జూన్ 2012

*Magazine on Low External Input Sustainable Agriculture*
*Compilation of selected translated articles into Telugu*

# LEISA INDIA

# లీసా ఇండియా

తెలుగు ప్రత్యేక ప్రచురణ



# లీసా ఇండియా
జూన్ 2012 సంచిక 1

ఈ సంచికలోని వ్యాసాలు లీసా ఇండియాలో ప్రచురితమైన ఆంగ్ల వ్యాసాలనుండి ఎంపిక చేయబడ్డవి.


**ఎయమ్ఇ ఫౌండేషన్**
నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్, బనశంకరి, బెంగళూరు – 560 085
ఫోన్ : +91– 080 – 26699512
+91– 080 – 26699522
ఫ్యాక్స్ : +91–080–26699410
e mail: amebang@giasbg01.vsnl.net.in

**ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్**
చిరునామా : సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి–డిఎసి), జెఎన్‌టియు క్యాంపస్, కూకట్ పల్లి. హైదరాబాద్ – 500 085
ఫోన్ : +91 040 23150115
e mail: indg@cdac.in


**లీసా ఇండియా**
ఆంగ్లంలో లీసా ఇండియాను ఎయమ్ఇ ఫౌండేషన్ వారు ఇలియా వారి సహకారంతో ప్రచురించుచున్నారు.

**ఛీఫ్ ఎడిటర్**
కెవియస్ ప్రసాద్

**మేనేజింగ్ ఎడిటర్**
టియమ్ రాధ

**అనువాదం**
ట్రాన్స్‌లేషన్ కన్సార్షియం ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్

**అనువాద సమన్వయం**
అరుణకుమార శివరాయ

**అడ్మినిస్ట్రేషన్**
యమ్. శోభా మయ్య

**డిజైన్ లేఔట్**
బేళూరు సుదర్శన

**అచ్చు ప్రతి దిద్దుబాటు**
సుగుణశ్రీ మద్దాల

**ముద్రణ**
స్పాన్ ప్రింట్, బెంగళూరు

**కవర్ ఫోటో**
పొలంలో పండిన ఆరోగ్యప్రదమైన కూరగాయలు

**ఫోటో**
ఎస్. కె. డి. ఆర్. డి. పి

## లీసా మేగజైన్
**ఇతర ఎడిషన్లు**
లాటిన్ అమెరికన్, ఇండొనేసియన్, వెస్ట్ ఆఫ్రికన్ బ్రెజిలియన్ మరియు చైనీస్ ఎడిషన్

## లీసా ఇండియా మేగజైన్
**ఇతర ప్రాంతీయ ఎడిషన్లు**
హిందీ, ఒరియా, తమిళ్ & కన్నడ


ఈ మేగజైన్ నందలి అంశముల సాధ్యమైనంత ఖచ్చితత్వాన్ని కలిగి వుండుటకు ఎడిటర్లు అన్ని జాగ్రత్తలను తీసుకోవడం జరిగినది. వ్యక్తిగతంగా వ్రాసిన ఆర్టికల్స్‌కు ఆ రచయితలే బాధ్యత వహించెదరు. ఈ మేగజైన్ లోని ఆర్టికల్స్ ను ఫోటో కాపి తీసి మిగతా వారికి ఇవ్వడాన్ని ఎడిటర్స్ ప్రోత్సహిస్తారు.


మిసెరియార్ వారి తోడ్పాటుతో, సి–డాక్ వారి సహకారంతో ఎ.ఎం.ఇ.ఎఫ్. వారిచే ప్రచురితం.
ఈ సంచికకు నబార్డ్, హైదరాబాదు వారు పాక్షికంగా ఆర్థిక తోడ్పాటునందించారు.


## లీసా LEISA
www.leisaindia.org

లీసా అంటే తక్కువ ఉత్పాదకాలను ఉపయోగించి చేసేటటువంటి సుస్థిర వ్యవసాయం. ఇది సామాజిక మరియు సాంకేతిక పరమైన విషయాలను జోడించి రైతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ తమ యొక్క ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచుకొనుట గురించి పనిచేస్తుంది. లీసా అనునది స్థానిక వనరులను మరియు సహజ ప్రక్రియలను సరియగు విధంగా ఉపయోగిస్తూ అవసరమైతేనే బాహ్య ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) ఉపయోగించుకొనుట గురించి తెలియజేస్తుంది. ఇది స్త్రీ పురుష రైతులు వారి విజ్ఞానం, నైపుణ్యం, విలువలు, సంస్కృతి మరియు సంస్థల ఆధారంగా సాధికారితను సాధించి భవిష్యత్‌ను నిర్మించుకొనుట కొరకు ఉపయోగపడుతుంది. అంతే కాక లీసా అనునది భాగస్వామ్య పద్ధతుల ద్వారా రైతుల మరియు ఇతరుల యొక్క సామర్థ్యాలను పెంపొందించి, మారుతున్న అవసరాలు మరియు పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ వృద్ధిని సాధించుట లీసా లక్ష్యం. సాంప్రదాయ మరియు శాస్త్రీయ విజ్ఞాన పద్ధతులను జోడించి విధాన పరమైన నిర్ణయాలను ప్రభావితం చేసి తదుపరి అభివృద్ధికి సరియైన బాటను పరచడం ప్రధాన ఉద్దేశం. లీసా అనునది ఒక భావన, ఒక విధానము మరియు రాజకీయ సందేశము.

## ఎయమ్ఇ ఫౌండేషన్
www.amefound.org

ఎయమ్ఇ ఫౌండేషన్ దక్కన్ పీఠ భూమిలోని చిన్న, సన్నకారు రైతులతో కలిసి ప్రత్యామ్నాయ సాగు పద్ధతులను రూపొందించి, విజ్ఞానాన్ని పెంపొందించి, శిక్షణను అందించి, వివిధ అభివృద్ధి సంస్థలను అనుసంధానించి, అనుభవాలను పంచుకుంటుంది.


**ధర్మకర్తలు**

| | |
|---|---|
| చైర్మన్ | : డా. ఆర్. ద్వారకీనాథ్ |
| కోశాధికారి | : శ్రీ ఎస్.ఎల్. శ్రీనివాస్ |
| సభ్యులు | : డా.విఠల్ రాజన్, డా.ఎం.మహదేవప్ప, డా.ఎన్.కె.సాంఘీ, డా.ఎన్.జి.హెగ్డే, డా.టి.ఎం.త్యాగరాజన్, ప్రొ.వి.వీరభద్రయ్య, శ్రీ చిరంజీవి సింగ్ |
| కార్యనిర్వాహక సంచాలకులు | : శ్రీ కె.వి.ఎస్. ప్రసాద్ |


## ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే
www.indg.in

ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే (ఐఎన్‌డిజి) అనునది జాతీయ స్థాయి ఇనిషియేటివ్. ఇది జవాబుదారితనం మరియు నమ్మకంతో కూడిన సమాచారము, ఉత్పత్తుల మరియు సేవలను అందించుట ద్వారా గ్రామీణుల యొక్క సాధికారతను కోరుచున్నది. దీనిని బహుభాషా పోర్టల్‌గా అభివృద్ధి పరచారు. www.indg.in. ఐఎన్‌డిజి ని భారత ప్రభుత్వ సాంకేతిక సమాచార విభాగం వారి మద్దతుతో సి–డాక్, హైదరాబాద్ వారు అమలు పరుచుచున్నారు.

## మిసెరియార్ MISEREOR
www.misereor.org

మిసెరియార్, అభివృద్ధి సహకారానికై 1958 లో స్థాపించబడిన జర్మన్ కాథోలిక్ బిషప్పుల సంస్థ. ఈ సంస్థ 50 ఏళ్ళకు పైగా ఆఫ్రికా, ఆసియా మరియు లాటిన్ అమెరికా దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు కృషి చేస్తూఉన్నది. జాతి, మత, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా, అవసరంలో ఉన్న ఏ మనిషికైనా మిసెరియార్ సంస్థ తోడ్పాటు లభిస్తుంది.

పేద ప్రజలు, ప్రతికూల పరిస్థితులలోఉన్నవారు స్వయంగా చేపట్టే ప్రయత్నాలకు మిసెరియార్ సహాయపడుతుంది. మిసెరియార్ స్థానిక సంస్థలతో: చర్చికి సంబంధించిన సంస్థలతో, ప్రభుత్వేతర సంస్థలతో, సామాజిక ఉద్యమాలతో మరియు పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తుంది. లబ్ధిదారులతో కలిసి ఈ భాగస్వామ్య సంస్థలు స్థానిక అభివృద్ధి విధానాల రూపకల్పనకు, ప్రాజెక్టుల అమలుకు తోడ్పడతాయి. ఈ విధంగా మిసెరియార్ సంస్థ, తన భాగస్వామ్య సంస్థలతో కలిసి నిరంతరం మారుతున్న సవాళ్ళకు ప్రతిస్పందిస్తుంది.

ప్రియ పాఠకులారా,


ఈ జూన్ ౨౦౧౨ సంచికను మీముందుంచడం మాకెంతో ఆనందంగా ఉంది. జర్మనీకి చెందిన మిసెరియార్ సంస్థ మరియు వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికై కృషిచేసే బ్యాంకులలో అగ్రగామి అయినటువంటి నాబార్డ్ సంస్థ, హైదరాబాద్ వారు ఈ సంచికకు ఆర్థిక తోడ్పాటునందించారు. వారికి మా ధన్యవాదాలు.

వ్యవసాయంలో నీరు అతి ముఖ్యమైన వనరు. అయితే అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల వలన, నీటిని వృధా చేయడం వలన, సమర్ధవంతంగా లేని నీటి పారుదల వ్యవస్థల వలన నీటి వనరులు అంతకంతకూ తరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆహారోత్పత్తికి జలవనరుల నిర్వహణ అత్యంత కీలకంగా మారుతోంది. నిర్వహణాపద్ధతుల ద్వారా తమ పరిమితమైన నీటివనరులను కొంతమంది ప్రజలు ఎలా సద్వినియోగం చేసుకున్నారో ఈ సంచిక తెలుపుతుంది.

అంతేకాక, బృందాలుగా, కూటములుగా ఏర్పడ్డ రైతులు తమ కూలీల కొరతను ఎలా అధిగమించారో, ఆర్థిక వనరులను ఎలా అంది పుచ్చుకున్నారో అన్న విషయాలు కూడా ఈ సంచిక వివరిస్తుంది.

ఈ సంచిక మీకు నచ్చుతుందని మేము ఆశిస్తున్నాము. ఇందులోని వ్యాసాలపై మీ అమూల్యమైన అభిప్రాయాలను మేము తెలియగోరుతున్నాము. మీ అభిప్రాయాలను ఉత్తరం ద్వారా కానీ, ఈ–మెయిల్ (leisaindia@yahoo.co.in) ద్వారా కానీ, మా వెబ్సైట్ ద్వారా కానీ మాకు తెలియచేయగలరు. మీ రైతుమిత్రులు ఎవరైనా ఈ పత్రిక చదవాలని మీరనుకుంటే, వారి పూర్తి చిరునామాను మాకు పంపగలరు. వారికి ఈ పత్రికను పంపడం మేము ఎంతో ఆనందంగా భావిస్తాము.

– సంపాదకులు




## సన్నకారు రైతులకు ఆర్థిక సేవలను అందించే విన్నూత్నమైన విధానం

రైతులకు అనేకమైన పనులకు అప్పు అవసరమవుతుంది. కానీ అప్పును తిరిగి చెల్లించే శక్తి వారికిలేకపోవడం వలన వారికి సమయానికి అప్పు దొరకదు. ఇటువంటి పేద ప్రజలకు వివిధ రకాల ఆదాయ మార్గాలు ఏర్పరిచి, వారిలో వారు వారి శ్రమను పంచుకునే వెసులుబాటు కల్పించి, బ్యాంకు సేవలు అందుకోవడానికి వారిని యోగ్యులుగా తయారు చేసే ఒక విన్నూత్న కార్యక్రమం ప్రగతిబంధు.

■ ఎల్.హెచ్. మంజునాథ్ 4

## ఎడారులు కూడా సస్యశ్యామలం

పతనమైపోయిన జీవావరణాలను మెరుగుపరచడానికి, గ్రామీణ ప్రజలకు వైవిధ్యభరితమైన జీవనోపాధి అవకాశాలను కల్పించడానికి, స్థిరమైన జీవావరణాల నిర్మాణానికి చిన్న తరహా నీటిపరీవాహక ప్రాంతాల అభివృద్ధి ఒక చక్కని మార్గం. ఈ విషయాన్ని మహారాష్ట్ర లోని గిరిజన గ్రామాలకు చెందిన 14 ఎకరాల ప్రాంతంలో నిరూపించి చూపించింది అసిమా ట్రస్టు.

■ కె. రాఘవేంద్ర రావ్ 7





## చిన్నకారు రైతులను పరపతి సంస్థలతో అనుసంధానించడం

రైతుల జీవనాలలో అభివృద్ధి అన్నది వారు ఎంత బాగా సంఘటితమవుతారు అన్నదాని మీద ఆధారపడి ఉంటుంది. వారు ఏ మేరకు సంఘటితమయ్యారు, వారికున్న సంస్థాగత ఏర్పాట్లు ఏమిటి అన్న అంశాలు మరియు వారి సామాజిక, రాజకీయ పరిస్థితులు కూడా వనరుల అందుబాటును ప్రభావితం చేస్తాయి. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో మార్పుతీసుకురావడంలో రైతు సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయి.

■ సిహెచ్. రవీందర్ రెడ్డి, పి. పార్థసారథి రావ్, అశోక్ ఎస్. ఆలుర్, ఎ. రాజశేఖర్ రెడ్డి, సంజు బిరాజ్ ధర్, ఎ. అశోక్ కుమార్, బేలం వి.ఎస్. రెడ్డి మరియు సి.ఎల్.ఎల్. గౌడ 10

## చిన్నతరహా సమగ్ర నీటి వనరుల నిర్వహణ

■ ఆర్. సి. కోటె మరియు ఎస్. ఎం. వాగ్లె 15





## స్వయం సహాయక బృందాలు – స్వయంనియంత్రణ

ఎస్.హెచ్.జి.లు, ఎస్.హెచ్.జి. సమాఖ్యలు భారతదేశంలో ఉద్యమరూపం దాల్చాయి. ఈ ఉద్యమ ఫలాలు సుస్థిరంగా ఉండాలంటే సభ్యులు అన్ని విషయాలలోనూ స్వతంత్రంగా వ్యవహరించి, వారి వ్యవస్థలకు వారే పూర్తి సొంతదారులు కావడం ఎంతో ముఖ్యం. అంటే వీటిని ప్రోత్సహించే సంస్థలు వాటి పాత్రను తగ్గించి, క్రమంగా వెనక్కు వచ్చెయ్యాలి. ఎస్.హెచ్.జి.లు, ఎస్.హెచ్.జి. సమాఖ్యల స్వయంనియంత్రణ మహిళలే రూపొందించి, అమలుచేసి, నిర్వహిస్తే ఇది సాధ్యపడుతుంది. 16

■ ఎస్. రామ లక్ష్మి

## సుస్థిర జీవనోపాధి కల్పనతో బాటు భూతాపాన్ని తగ్గించడం 19

■ నారాయణ్ జి. హెగ్డే

▬ ఎల్.హెచ్. మంజునాథ్

# సన్నకారు రైతులకు ఆర్థిక సేవలను అందించే విన్నూత్నమైన విధానం



**రైతులకు అనేకమైన పనులకు అప్పు అవసరమవుతుంది. కానీ అప్పును తిరిగి చెల్లించే శక్తి వారికిలేకపోవడం వలన వారికి సమయానికి అప్పు దొరకదు. ఇటువంటి పేద ప్రజలకు వివిధ రకాల ఆదాయ మార్గాలు ఏర్పరిచి, వారిలో వారు వారి శ్రమను పంచుకునే వెసులుబాటు కల్పించి, బ్యాంకు సేవలు అందుకోవడానికి వారిని యోగ్యులుగా తయారు చేసే ఒక విన్నూత్న కార్యక్రమం ప్రగతిబంధు.**

సుస్థిరమైన వ్యవసాయం చేయాలనుకునే సన్నకారు రైతులకు ఆర్థిక ఇబ్బందులు కొత్త కాదు. పంటలు పండించడానికి, పశువులను కొనడానికి, చెట్లను, తోటలను పెంచడానికి, వాటర్షెడ్ పనులను చేపట్టడానికి రైతులకు డబ్బు కావాలి. అయితే సమయానికి అప్పు దొరకకపోవడం వలన, వారికున్న కొద్దిపాటి భూములలో లాభాలను ఆర్జించలేక నిరుపేదలుగానే ఉండిపోతున్నారు.

సన్నకారు రైతుల అవసరాలను తీర్చడానికి శ్రీ క్షేత్ర ధర్మస్థళ రూరల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ (ఎస్.కె.డి.ఆర్.డి.పి.) వారు చేపట్టిన ఒక విన్నూత్న కార్యక్రమం 'ప్రగతి బంధు'. కర్ణాటక రాష్ట్రం లోని ధర్మస్థళ రైతులతో పనిచేసే ఎస్.కె.డి.ఆర్.డి.పి. అన్న ప్రభుత్వేతర సంస్థ, సన్నకారు రైతులను కూడగట్టడానికి స్వయం సహాయక బృంద విధానాన్ని అవలంభించింది. "ప్రగతిబంధు" బృందాలుగా పిలువబడే ఈ స్వయం సహాయక బృందాల సభ్యులు వారిలో వారు, వారి శ్రమను పంచుకుంటూ, రుణ సదుపాయాన్ని పొందుతూ వారి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నారు. ధర్మస్థళ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సన్నకారు రైతులకు టెంపుల్ సబ్సిడీ (దేవాలయ రాయితీ) ని కల్పించడానికై ఒక దాతృత్వ సంస్థగా 1982 సంవత్సరంలో ఏర్పడ్డ ఎస్.కె.డి.ఆర్.డి.పి. సంస్థ ఈరోజున దేశంలోని ప్రముఖమైన ఎన్.జి.ఓ. లలో ఒకటి. ఈ సంస్థ కొన్ని సంవత్సరాలుగా సన్నకారు రైతుల, మహిళల బృందాలను ప్రోత్సహిస్తోంది.

### ప్రగతిబంధు స్వయంసహాయక బృందాలు

ప్రగతిబంధు స్వయంసహాయక బృందాలలో 5 నుండి 8 మంది సభ్యులు ఉంటారు. వీరిలో ఒక్కొక్కరూ 2 హెక్టార్ల వరకూ వ్యవసాయ భూమిని కలిగి ఉండి, ఒకే విధమైన నేపథ్యం నుండి వచ్చిన వారై ఉంటారు. ప్రగతిబంధు స్వయంసహాయక బృందాలలో ఒకరిద్దరు స్త్రీలు ఉన్నా, పురుషులే అధికంగా ఉన్నారు. బృందం యాజమాన్యంలోను, ఆర్థిక వ్యవహారాల నిర్వహణలోను, డాక్యుమెంటేషన్ (అన్ని విషయాలూ రాసి ఉంచుకోవడం) లోను సభ్యులు శిక్షణ పొందుతారు.

మేలైన వ్యవసాయ పద్ధతులలో కూడా బృందం సభ్యులు శిక్షణ పొందుతారు. ప్రగతిబంధు కార్యక్రమం కింద వీరికి చిన్న చిన్న శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి, శిక్షణా కార్యక్రమాలలో వారు నేర్చుకున్న విషయాలను వారు అమలుచేస్తున్నారో లేదో అన్నది ఎస్.కె.డి.ఆర్.డి.పి. సిబ్బంది తరచూ అడిగి తెలుసుకుంటూ ఉంటారు. క్షేత్ర సందర్శనకు మోడల్ ఫార్మ్స్ (మాదిరి పొలాలు) మరియు కృషి విజ్ఞాన కేంద్రాలకు తీసుకొని వెళ్ళడం ద్వారా, నిపుణులతో మాట్లాడుతూ ఉండడం ద్వారా కూడా రైతుల సామర్ధ్యాలు పెంచబడతాయి.

### పొలం పనులకు ప్రణాలిక వేసుకోవడం

బృందం సభ్యులకు వారి పొలం పనులలో కూడా సలహాలు, సూచనలు ఇవ్వబడతాయి. వారి పంట సరళిని బట్టి, వారికున్న భూమిని బట్టి, వారు ఏ ఏ పంటలు వేసుకుంటే బాగుంటుందోనన్న విషయాన్ని చెబుతారు. ఒక్కొక్క సభ్యుని పొలం ప్రణాళిక ఆ

## వారి శ్రమను పంచుకోవడం ఉప్ప బృందానికి గర్వంగా ఉంది

దక్షిణ కన్నడ జిల్లా, బెల్తంగడి తాలూకా లోని మొగ్రు గ్రామానికి చెందిన ఉప్ప ప్రగతిబంధు బృందం 1993 లో మొట్టమొదట ఏర్పడిన ఎస్.హెచ్.జి.లలో ఒకటి. పదకొండుమంది పనిచేసే సభ్యులున్న ఈ బృందం పెద్ద ప్రగతిబంధు ఎస్.హెచ్.జి. లలో ఒకటి. వారు ప్రతి వారంలోని మంగళవారంనాడు వారి శ్రమను పంచుకుంటారు. ఇంతవరకూ ఉప్ప ప్రగతిబంధు బృందం వారు రూ. 8.97 లక్షల విలువైన 8,976 కూలి రోజులను పంచుకున్నారు.

పోక, కొబ్బరి, రబ్బర్, కోకో వంటి తోట పంటలను పెంచడం, బావి తవ్వడం, కూరగాయలను పెంచడం, ఎరువును మోసుకెళ్ళడం, పంటలను కోయడం వంటివి బృందంలోని సభ్యులందరూ చేసే పనులు.

అందరు రైతులూ కూరగాయలు పండిస్తారు. మంగుళూరు సిటీ మార్కెట్ లో వారు పండించిన కూరగాయలకు మంచి ధర లభిస్తుంది. వీరిలో చాలామంది పశువుల పోషణ కూడా చేపడతారు. దీనివలన వారికి పశువుల పెంట ఎరువుగా లభించడంతో రసాయనిక ఎరువుల అవసరం తగ్గింది.

ఈ బృందం మొత్తం రూ. 94,820 /–.పొదుపు చేసింది. గత 17 సంవత్సరాలలో ఈ బృందం సభ్యులు రూ. 6,21,000 /– వరకూ రుణాలు తీసుకున్నారు. సభ్యులందరూ ఈ మొత్తాన్ని వారిలో వారు పంచుకుని, ఆ మొత్తాన్ని రూ. 17,36 170 /– కి వృద్ధిచేసుకున్నారు. సకాలంలో ఆర్థిక సహాయాన్ని అందించడానికి, కూలీల కొరత తీర్చడానికి ప్రగతిబంధు ఎస్.హెచ్.జి. తమకు చాలా ఉపయోగపడిందని అందరు సభ్యులూ ఏకగ్రీవంగా ఒప్పుకుంటారు.

సభ్యునికే ప్రత్యేకం. ఈ పొలం ప్రణాళికలు ఆదాయవ్యయాల అంచనాలతో పాటు తయారుచేయబడతాయి. ఈ ప్రణాళికలను తయారుచేయడంలో పలు అంశాలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. నిరంతరాయంగా ఆదాయం రావడానికి బహుపంట విధానం ఎంచుకోబడుతుంది. సుస్థిర వ్యవసాయం, సుస్థిరమైన నీటి సరఫరా మరియు అనుబంధ కార్యక్రమాలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ పొలం ప్రణాళికలో వివిధ రకాల నీటి సంరక్షణా పద్ధతులు, నీటిని పట్టి ఉంచి పంటలకు అందించే వ్యవస్థలూ కూడా చోటుచేసుకుంటాయి.

ఈ ప్రణాళికలను సభ్యుల ఇళ్ళలో ఉంచే పుస్తకాలలో పొందుపరచి ఉంచుతారు. ఈ పొలం ప్రణాళికలను అర్ధవంతంగా తయారుచెయ్యడంతో చిన్నకారు రైతులకు ఒక సరికొత్త దృక్పథం, లక్ష్యం ఏర్పడతాయి. ఇది వారికి భవిష్యత్తు గురించి కల కనే ధైర్యాన్నీ, ఆ కల సాకారం చేసుకునే ధైర్యాన్నీ ఇస్తుంది.

వారికున్న చిన్న కమతాలలోనే సాంద్ర వ్యవసాయ పద్ధతుల ద్వారా తోట పంటలు, అడవి పంటలతో సహా వివిధ రకాల పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించడం జరిగింది. ఈ పద్ధతిని వీరు సమగ్ర కృషి ఘటక అంటారు. ఈ సమగ్ర కృషి క్షేత్రాన్ని మొదలు పెట్టిన మూడేళ్ళలోపు రైతులు ఇంకేవిధమైన బాహ్య ఉత్పాదకాలు వేయవలసిన అవసరం లేకుండా ఉండేలాగా రైతులు సేంద్రీయ ఉత్పాదకాలనే ఉపయోగించేలా కూడా ప్రోత్సహించడం జరిగింది. నిరంతరాయంగా ఆదాయం రావడానికి రైతులు ధాన్యపు పంటలు, కూరగాయ పంటలు, పూల పెంపకం, పశువుల పెంపకం, కోళ్ళ పెంపకం, తేనెటీగల పెంపకం, పట్టు పురుగుల పెంపకం వంటి అనేకమైన పనులు చేపట్టారు.

### శ్రమను పంచుకోవడం

కూలీల కొరత చిన్నకారు రైతులను, పంటల ఉత్పత్తిని తీవ్రంగా దెబ్బతీసింది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రగతిబంధు స్వయం సహాయక బృందాల సభ్యులు వారంలో ఒకసారి వారి శ్రమను పంచుకుంటారు. ఇది ఈ బృందాల యొక్క ప్రత్యేక లక్షణం. బృందంలోని సభ్యులు ఇతర సభ్యుల పొలాల్లో ఎటువంటి కూలీ తీసుకోకుండా పనిచేస్తారు. ఏ పని చెయ్యాలన్నది, ఎవరింటికి వెళ్ళాలన్నది ముందుగానే నిర్ణయింపబడి ఉంటుంది. శ్రమదానం చేసే రోజున ఆతిథ్యం ఇచ్చే బాధ్యత ఆ ఇంటివారిదే. ఆ తరువాత వారం అదే రోజున వారంతా మరొకరి ఇంటికి వెడతారు. ఫలితంగా ప్రతి చిన్నకారు రైతుకి రెండు నెలల కాలంలో అయిదు నుండి ఆరు పనిదినాలు ఉచితంగా లభిస్తాయి. అలా వ్యవసాయానికి అత్యవసరమైన కూలి పనిని వారు ఎటువంటి నగదు చెల్లించకుండానే పొందుతారు.

చిన్నకారు రైతులకు ఎదురయ్యే కూలీల కొరత సమస్యకు ప్రగతిబంధు ఎస్.హెచ్.జి. ల యొక్క శ్రమదాన కార్యక్రమం ఒక చక్కటి పరిష్కారం. ఈ పద్ధతిలో కూలీలకు ప్రతిఫలాన్ని రైతు నగదు రూపంలో చూపించనవసరం లేదు. దానికి బదులుగా ఆ సభ్యుడి పొలంలో పనిచేసి అతడికి ఆ ఒక రోజు కూలిని తిరిగి ఇస్తాడు. ఈ ప్రక్రియలో బృందంలోని సభ్యుల మధ్య అనుబంధం పెరుగుతుంది. వారు ఒకరినుండి ఒకరు నేర్చుకుంటారు. కష్ట

## 'సమగ్ర కృషి ఘటక' – జీవవైవిధ్యాన్ని, ఆదాయాన్నీ పెంచుకోవడం

ఉత్తర కర్ణాటక, సిర్సి తాలూకా లోని బనవాసి కి చెందిన జాదళ్ళి గ్రామంలోని హనుమంతప్ప గత రెండేళ్ళగా ఎస్.కె.డి.ఆర్.డి.పి నుండి రుణాన్ని, సబ్సిడీని అందుకుని సమగ్ర వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్నారు. ఈ రోజున ఆయన 3.75 ఎకరాలలో 22 రకాల పంటలు, పశువులు, ఒక కొలను, జీవ కంచె అలరారుతున్నాయి. తన సుస్థిర సాగు పద్ధతులవలన రూ. 1.4 లక్షల నికర ఆదాయాన్ని పొందగలుగుతున్నానని శ్రీ హనుమంతప్ప అంటారు. ఆయన ఇకపై రసాయనిక ఎరువులు వాడబోరు.

సమయాలలో ఒకరికొకరు సాయపడతారు. అనుకున్న పనిని పూర్తిచేయ్యడానికి ప్రగతిబంధు సభ్యులు శ్రమదానం రోజున తరచూ రోజుకు 8 –9 గంటలు పనిచేస్తుంటారు. అంతేకాని మరునాటికి వాయిదా వెయ్యరు.

## ప్రగతినిధి – ఒక వినూత్న ఆర్థికసహాయ అభివృద్ధి నిధి

ఎస్.కె.డి.ఆర్.డి.పి. కార్యక్రమం యొక్క రుణ పథకం, స్వయం సహాయక బృంద సభ్యుల పొలం ప్రణాళిక కలను నిజం చెయ్యడానికి తోడ్పడుతుంది. బృందంలోని సభ్యులందరూ ప్రతి వారం రూ. 10/– పొదుపు చేస్తారు. వారు పొదుపు చేసిన మొత్తానికి 40 ఇంతల మేరకు ఆర్థిక సహాయాన్ని ఎస్.కె.డి.ఆర్.డి.పి. అందచేస్తుంది. గౌరవప్రదంగా ఉండడానికి ఎస్.కె.డి.ఆర్.డి.పి. ఈ డబ్బును అప్పుగా కాక నిధిగా వ్యవహరిస్తుంది.

వ్యవసాయంతో పాటు మరెన్నో ప్రయోజనాలకు ఈ ప్రగతినిధి ఉపయోగపడుతుంది. పన్నెండు వారాలపాటు విజయవంతంగా పొదుపు కార్యక్రమం పూర్తిచేసిన బృందాలు ప్రగతినిధిని పొందడానికి అర్హులు. తొలిదశలో ఒక్కో సభ్యునికి ఇచ్చే మొత్తం రూ. 10,000 వరకూ ఉంటుంది. తరువాత దశలలో ఈ మొత్తం పెరుగుతూ ఉంటుంది. మొదటి విడత అప్పు తీసుకున్న మూడు నెలల తరువాత సభ్యులు రెండవ రుణాన్ని కోరవచ్చు. వారు పొదుపు చేసుకున్న మొత్తాన్ని బట్టి, ఏ ప్రయోజనం కొరకు అప్పు తీసుకుంటున్నారన్నదాన్ని బట్టి సభ్యులు ఈ బృందాల నుండి రుణాన్ని పొందుతారు. ఉదాహరణకి అత్యవసర పరిస్థితులలో సభ్యులు రూ. 25,000 /– కానీ లేదా వారు పొదుపు చేసిన మొత్తానికి పదింతల మొత్తాన్ని కానీ పొందవచ్చు. ఆదాయం పెంచుకునే మార్గాల నిమిత్తం, పొదుపు చేసినదానికి ఇరవైయ్యింతలు లేదా రూ. 50,000 /– పొందవచ్చు. బావి, పంపుసెట్టు, పైపులైన్ల వంటి అవస్థాపన సౌకర్యాల ఏర్పాటుకు కూడా రూ. 50,000 /– లేదా దాచుకున్న మొత్తానికి ఇరవైయ్యింతల రుణాన్ని పొందవచ్చు.

సభ్యుల పొలం ప్రణాళికల ఆధారంగా, సభ్యులతో చర్చించిన అనంతరం ఈ బృందాలు రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకుంటాయి. రుణాలను సిఫార్సు చెయ్యడానికి ఉపకమిటీగా పనిచేసే గ్రామస్థాయి ఎస్.హెచ్.జి. సమాఖ్యలు ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తాయి. ఈ ఉపకమిటీ సిఫార్సు చేసిన దరఖాస్తులను ఫీల్డ్ వర్కర్ కు ఇవ్వగా, అతడు ఆ దరఖాస్తులను రుణాలు మంజూరు చేసే అధికారికి సమర్పిస్తాడు.

అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి సభ్యులకు 3 నుండి 5 సంవత్సరాల వ్యవధి లభిస్తుంది. అయితే ఈ మొత్తాన్ని వారం వారం చొప్పున వాయిదాలలో తీర్చవలసి ఉంటుంది. ఉదాహరణకి పోక సాగుకు రూ. 20,000 /– అప్పుగా తీసుకుని, అయిదేళ్ళలో ఆ అప్పును తిరిగి చెల్లించవలసిన రైతు ఆ డబ్బును వారానికి రూ. 156/– చొప్పున 156 వారాల పాటు చెల్లించవలసిఉంటుంది. ఇందుకుగాను ఆ రైతు పశుపోషణ, పూల పెంపకం, తమలపాకు సాగు, లేదా కూలి పని వంటి అనుబంధ వృత్తులు చేపట్టవలసి ఉంటుంది.

## ముగింపు

ఈ రోజున, కర్ణాటకలోని 9 జిల్లాలలో పనిచేస్తున్న ఎస్.కె.డి.ఆర్.డి.పి 1,16,500 స్వయంసహాయక బృందాలతో కలిసి పనిచేస్తూ 12,85,000 కుటుంబాలకు లబ్ధిని చేకూరుస్తోంది. సభ్యులు పొదుపు చేసుకున్న మొత్తం 258 కోట్ల మేరకు పోగుపడగా, కర్ణాటకలోని 1,75 ,000 మంది చిన్నకారు రైతులు వారి వ్యవసాయ పనులకు, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సకాలంలో, సరిపడా మొత్తాలలో రుణాలను పొంది, వారి జీవితాలను, జీవనోపాధులను మెరుగుపరచుకోగలుగుతున్నారు.

ఈ వినూత్నమైన విధానం చిన్నకారు రైతులకు ఆర్థిక సహాయాన్ని అందచేసే ఒక సరికొత్త మార్గాన్ని చూపింది. ఈ ప్రగతిబంధు విధానం, రైతు యొక్క రోజువారీ ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆ రైతు అతని ఆదాయ మార్గాలను పెంచే అనేకమైన అనుబంధ కార్యక్రమాలు చేపట్టేలా ప్రోత్సహిస్తుంది. నిజానికి పంట కోతకొచ్చే సమయానికి, చాలా వరకూ అప్పు తీరిపోయి ఉండడం వలన, రైతుకు ఉత్పత్తిని తెగనమ్ముకోవలసిన పరిస్థితి ఉండదు. చిన్న రైతులకు రుణాలు ఇచ్చే తీరును ఎస్.కె.డి.ఆర్.డి.పి. నిజంగానే తిరగరాసింది.

**L H Manjunath**
Executive Director, SKDRDP
Dharmashri Building, Dharmasthala,
Belthangady Taluk, Dakshin Kannada District,
Karnataka 574216
Email: ed@skdrdpindia.org; Website: skdrdpindia.org

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 2, జూన్ 2010



■ కె. రాఘువేంద్ర రావ్

# ఎడారులు కూడా సస్యశ్యామలం



▮ ఈసెగట్ల వెంట తీసిన కందకాలలో నిలిచిన వర్షపు నీరు

**పతనమైపోయిన జీవావరణాలను మెరుగుపరచడానికి, గ్రామీణ ప్రజలకు వైవిధ్యభరితమైన జీవనోపాధి అవకాశాలను కల్పించడానికి, స్థిరమైన జీవావరణాల నిర్మాణానికి చిన్న తరహా నీటిపరీవాహక ప్రాంతాల అభివృద్ధి ఒక చక్కని మార్గం. ఈ విషయాన్ని మహారాష్ట్ర లోని గిరిజన గ్రామాలకు చెందిన 14 ఎకరాల ప్రాంతంలో నిరూపించి చూపించింది అసిమా ట్రస్టు.**

వర్షాకాలం మొదలయ్యింది. మళ్ళీ వార్తా పత్రికలలో వచ్చే కథనాలు షరా మామూలే. దేశంలో కొన్నిచోట్ల అతివృష్టితో పంటలు మునిగిపోతున్నాయని, మరి కొన్నిచోట్ల అనావృష్టితో పంటలు సరిగా పండడంలేదనీ, వ్యవసాయం సంక్షోభంలో ఉందనీ వార్తలు. ఎప్పటికీ ఈ పరిస్థితి ఇంతేనా?! కాదని నిరూపించారు మహారాష్ట్రలోని అసీమా ట్రస్టు వారు. వాన నీటిని పట్టిఉంచి, అది భూమిలోనికి ఇంకేలా చూసి భూగర్భ జలాన్ని పునరుద్ధరించుకోవచ్చు. వీరు అదే చేసి చూపించారు.

అసిమా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అన్న అభివృద్ధి సంస్థ మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలకు చెందిన బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికై కృషి చేస్తోంది. గిరిజన కుటుంబాల వారి పిల్లలకు చదువు చెప్పడానికి నాశిక్ జిల్లాలోని అవల్ఖేడ్ గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాలను నెలకొల్పింది. ఈ గ్రామం చుట్టూ ఆరు గిరిజన గూడేలు ఉన్నాయి. పధ్నాలుగు ఎకరాల ఈ పాఠశాల ఆవరణలో ఉన్న ఒక బావి ఆ చుట్టుపక్కల ప్రాంతాలలోని వారి మంచినీటి అవసరాన్ని తీరుస్తుంది. కానీ వేసవికాలంలో మాత్రం మంచినీటి కొరత ఏర్పడేది. ఈ ప్రాంతంలో వర్షాలు బాగా (3000 – 3500 మి.మీ.) పడినా ఉపయోగం లేకపోయేది. కాబట్టి బావిలో ఎప్పుడూ నీరు ఉండేటట్లు చూడడం చాలా ముఖ్యమని గుర్తించడం జరిగింది. సంవత్సరం పొడవునా తాగునీటికి, సాగునీటికి సరిపడా నీరు బావిలో ఉండాలంటే పుష్కలంగా పడే వర్షపు నీటిని సంరక్షించుకోవాలని ఆ సంస్థ అనుకుంది. ఈ నీటి పరిరక్షణ చర్యను చూసి చుట్టుపక్కల గ్రామస్థులు కూడా వారి భూములలో వాన నీటి సంరక్షణ పనులు చేపడతారన్నది కూడా ఈ సంస్థ ఆశయం.

2008 వేసవిలో పని మొదలుపెట్టడం జరిగింది. మొత్తం స్థలం అంతా సర్వే చేసి ఒక సమగ్రమైన వాననీటి సంరక్షణా ప్రణాళిక వేసుకోవడం జరిగింది. ఆ స్థలమంతా తిరిగి వేగంగా పారే వర్షపు నీటిని ఆపి, పట్టి ఉంచడానికి అనువైన చోట్లను గుర్తించారు. ఆ స్థలం ఎగుడు దిగుడుగా ఉండడంవలన, కొండ వాలు మరీ ఏటవాలుగా ఉండడంతో ఆ స్థలంలో ఈసెగట్టు గీతలు గీసి వాటి వెంట కాలువలు/గట్లు ఏర్పరిచారు. ముందు ఎత్తులో మొదలు పెట్టి పల్లం వైపుకు గట్లు వేసుకుంటూ వచ్చారు. ఈ ఈసెగట్లు నిర్మించడం వలన ఎక్కడ పడిన వర్షపు నీరు అక్కడే ఇంకిపోవడం కుదిరింది. కొద్దో గొప్పో వర్షపు నీరు ఇంకిపోకుండా ప్రవాహించినా, ఆ ప్రవాహం నేలమీది మట్టి పొరను కొట్టుకుపోయేటంతటి జోరును పుంజుకోలేదు. కొండగుట్టల మధ్యన ఉన్న కోనలలో వర్షపు నీటి ప్రవాహం యొక్క వేగాన్ని తగ్గించి, ఆ నీరు భూమిలోనికి ఇంకే వెసులుబాటు కల్పించడానికి వరుసగా కొన్ని చెక్ డ్యాములు కట్టారు.

మామూలుగా పాటించే భూమి, నీటి పరిరక్షణా పద్ధతులన్నీ (కందకాలు, గట్లు, చిన్న గల్లీ ప్లగ్గులు) 2008 ఋతుపవనాలు మొదలయ్యేనాటికి పూర్తి చేసారు. కొంత పనిని చుట్టుపక్కల గ్రామాలలోని వారి సహాయంతో పూర్తిచేశారు. ఈ పనిని వ్యవసాయపు పనులు లేని వేసవి నెలలలో (ఆ ప్రాంతంలోని వ్యవసాయం పూర్తిగా వర్షాధారం కాబట్టి) చేపట్టడం వలన, వారికి ఆ సమయంలో వలస వెళ్ళవలసిన అవసరం లేకుండా స్థానికంగానే పని దొరికింది.

ఇప్పుడు ఒక్కో పనీ నెమ్మదిగా సాగుతోంది. భూమి, నీటి పరిరక్షణకు చేపట్టే మౌలికమైన చర్యలతో బాటు, గట్ల మీద మొక్కలు పెంచి, గట్లను స్థిరీకరించే పని కూడా చేపట్టడం జరిగింది. కొద్ది స్థాయిలో నత్రజనిని స్థిరీకరించే మొక్కలను నాటడం కూడా జరిగింది.

అయితే పాఠశాల భవన నిర్మాణం పనిలోనూ, తాత్కాలిక కట్టడాలలో గిరిజన పిల్లలకు తరగతులు ప్రారంభించే పనిలోనూ ఉన్న అసీమా ట్రస్టు పంటలు పండించడం ఇంకా మొదలుపెట్టలేదు. పాఠశాల భవన నిర్మాణం పని పూర్తికాగానే అసీమా ట్రస్ట్ ఒక పెరటి తోటను పెంచే ఉద్దేశ్యంతో ఉంది. ఇంకా ఒక 3000 చదరపు మీటర్ల స్థలాన్ని కూడా చిరు ధాన్యాలను, కంది పప్పు, పెసలు, మినుము వంటి పప్పు ధాన్యాలను పండించడానికి కేటాయించి పెట్టుకుంది.



▌ఈసెగట్ల వెంట కందకాలను తవ్వడం

### కనబడుతున్న సత్ఫలితాలు

భూమి, నీటి పరిరక్షణకు చేపట్టిన చర్యలు అప్పుడే మంచి ఫలితాలని చూపించడం మొదలుపెట్టాయి. కొండ వాలుకు అడ్డంగా తవ్విన కందకాలలో నీరు నిండి ఉండడం కనిపిస్తోంది. ఈ కందకాలు కనుక తవ్వి ఉండి ఉండక పోతే ఈ నీరు అంతా కొట్టుకుని పోయి ఉండేది. అదేవిధంగా కొండ కాలువలలో వరుసగా అమర్చిన గల్లీ ప్లగ్గులు (రాళ్ళు, కంకర మరియు ఏదైనా పదార్ధాలతో కొట్టుకుపోయిన వంకలకు అడ్డుగా వేసే నిర్మాణం) వలన కూడా వాన నీరు కొట్టుకుపోకుండా నిలిచి ఉండడం చూస్తే, చిన్నపైన, తక్కువ ఖర్చు నిర్మాణాలను సరైన ప్రదేశాలలో కనుక నిర్మించినట్లయితే వర్షపు నీరు వృధాగా పోకుండా పట్టి ఉంచడం సాధ్యమేనని తెలుస్తుంది. అతి విలువైన వర్షపు నీటిని పట్టి ఉంచడమే కాక, ఈ నిర్మాణాలు ఎంతో సారవంతమైన భూమి పై పొర కూడా కొట్టుకుపోకుండా కాపాడతాయి. ఒక విధంగా ఈ నిర్మాణాల వెనుకనున్న ఆంతర్యం ఏమిటంటే నీరు 'పరుగెత్త' కుండా, 'నడిచే' లాగ చేయడం. కందకాలలో నీరు నిలిచి ఉండడం వలన నీరు భూమిలోకి బాగా ఇంకి భూగర్భ జలాలు పునరుద్ధరింపబడతాయి. భూమి అట్టడుగు పొరల్లో తేమ ఎక్కువగా ఉండి నీరు పెట్టవలసిన అవసరం లేకుండానే మొక్కలు బాగా పెరుగుతాయి.

చెక్ డ్యాముల వంటి పెద్ద నిర్మాణాలు కూడా చాలా నీరు పట్టిఉంచాయి. భూమి అడుగున అంతర్వాహినులు తిరిగి ప్రవహించడం మొదలుపెట్టాయి. ఈ విషయం బావిలోనికి చూస్తే అర్ధం అవుతుంది. వర్షాలుపడడం ఆగిపోయిన చాలా రోజులకి కూడా బావిలో మంచి తేట నీరు ఊరుతూ బావిలో ఎప్పుడూ ఎండిపోకుండా ఉంటోంది.

పండ్ల తోటల పెంపకం కొద్దిగా మొదలయ్యింది. నేరేడు, మామిడి, జామ, సీతాఫలం వంటి పండ్ల మొక్కలు నాటడం అయ్యింది. ఇంకా చేయవలసింది ఎంతో ఉంది. భవన నిర్మాణం పూర్తయ్యాక ఆ పనులు చేయవలసి ఉంది. బహుళ ప్రయోజనాలు ఉన్న

## పరీవాహకప్రాంత నిర్వహణకు పాటించే ఈ మూడు సూత్రాలూ పాటిస్తే వాననీటి సంరక్షణ సుసాధ్యమే!

అ: వ్యవసాయ ఆచరణ పద్ధతులు

- వర్షపు నీరు నేలలోకి ఇంకడానికి వాలుకి అడ్డంగా దున్నడం
- పొలంలో వివిధ రకాల పంటలను వేస్తే, వేరు వేరు వరసల్లో పెరిగిన మొక్కలు, చెట్లు వర్షపు నీటిని బాగా అడ్డుకుని భూమి మీద పడే వాన చినుకుల విసురును తగ్గిస్తాయి.
- నీరు ఆవిరై పైకి పోకుండా మల్చింగ్ తో (ఎండు ఆకులు, మరియు ఇతర పదార్ధాలతో) నేలను కప్పి ఉంచడం.
- భూమి భౌతిక ధర్మాన్ని మెరుగుపరచడానికి కంపోస్టింగ్ వంటి సేంద్రీయ ఆచరణ పద్ధతులను పాటించడం.
- ఆ వ్యవసాయ-జీవావరణ మండలానికి అనువైన పంటలను పండించడం.
- గాలిఅడ్డు, నత్రజని స్థిరీకరణ, వంట చెరకు, కలప, పక్షులకు, ఇతర జంతువులకు ఆవాసం వంటి అనేక ప్రయోజనాలను చేకూర్చే చెట్ల పెంపకం.

ఆ: గట్లు వేయడం

- వాన నీటిని పట్టి ఉంచడానికి, నేల పైపొరను కాపాడడానికి కందకాలు/గట్లు ఏర్పరచడం.
- చదునుగా కనిపించే నేలల మీద కూడా వాననీటి ప్రవాహాన్ని అడ్డుకోవడానికి ఈసెగట్లను నిర్మించడం.
- స్థానికంగా, ఆ ప్రదేశంలో అందుబాటులో ఉన్న పదార్ధాలతోనే చెక్ డ్యాములను నిర్మించడం.
- పెద్దగా ఉన్న వాగులకు అడ్డుగా పెద్ద చెక్ డ్యాములు కట్టడం. ఎక్కువగా చేరిన నీరు పోవడానికి ఈ చెక్ డ్యాములలో పొర్లుకట్టలు అమర్చడం.

చెట్లు, నత్రజనిని స్థిరీకరించే చెట్లు జీవావరణంలో చొప్పిస్తే, అవి పశువులకు పచ్చిమేతను, ఎరువును (ఆకులు రాలడం ద్వారా, ఆకెరువు రూపంలో), వంట చెరకును, కలపను, నారను అందిస్తాయి. జీవావరణం వృద్ధి చెందిన కొలదీ రకరకాల పక్షులు, పాములు, తొండల వంటి పొట్టమీద పాకే జంతువులు, పురుగులు చేరి జీవవైవిధ్యాన్ని పెంచుతాయి. ఇందువలన ఆ జీవావరణం యొక్క స్థిరత్వం, స్థితి స్థాపకత (తిరిగి మామూలు స్థితికి చేరుకోగల సామర్ధ్యం) పెరుగుతాయి.

## భవిష్యత్తుపై ఆశ

పతనమైన జీవావరణాన్ని మెరుగుపరచుకోవడానికీ, గ్రామీణ ప్రజలకు వివిధరకాల జీవనోపాధి మార్గాలు కల్పించడానికీ, నీరు, భూమి, జీవవైవిధ్యం అన్న మూడు అంశాలపైన ఆధారపడినటువంటి స్థిరమైన జీవావరణాల రూపకల్పనకు చిన్న తరహా వాటర్షెడ్ (పరీవాహక ప్రాంతం) అభివృద్ధి సరైన మార్గమేనని నిరూపితమైంది. సరైన ప్రభావాన్ని చూపాలంటే ఒక పరీవాహక ప్రాంతం కనీసం 500 హెక్టార్ల వైశాల్యం కలిగి ఉండాలన్న భారతదేశ ప్రభుత్వం మార్గదర్శకాలను ఈ ప్రయోగం ఖండించింది. అంతేకాక ఈ ప్రయత్నం స్థానిక ప్రజలు పూనుకోవడం వలన సఫలమైంది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ ఫలితాలను చూసి స్ఫూర్తి పొంది వారి భూములలో కూడా ఇటువంటి చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ఇటువంటి పనిని భారతదేశంలోని పతనమైన భూములన్నింటిలోనూ చేపట్టవచ్చు. కొద్దిపాటి శ్రమతో ఎందుకూ కొరగాని భూములను సస్యశ్యామలం చేయవచ్చు. భారత దేశానికి ఆహార భద్రతను, జల భద్రతను కల్పించే హరిత లక్ష్యం ఇదే!

**K Raghavendra Rao**
Email: raghu_oasisfarm@hotmail.com
Mobile: 97406 19891

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 3 , సెప్టెంబరు, 2010

**NATIONAL BANK FOR AGRICULTURE AND RURAL DEVELOPMENT**

NABARD

*Mission:* ***To promote sustainable and equitable agriculture & rural prosperity through effective credit support, related services, Institutional development and other innovative initiatives.***

***Major activities:***

- Credit functions: Refinance for production credit (short term), investment credit (medium and long term) to banks and financial institutions and infrastructure funding to State Governments.
- Development Functions: To reinforce the credit functions and to make credit more profitable to farmers through development initiatives under :
  - Research and Development Fund (R & D F)
  - Rural Innovation Fund (RIF)
  - Farm Innovation and Promotion Fund (FIPF)
  - Watershed Development Fund (WDF).
  - Farmers' Technology Transfer Fund (FTTF)
  - Institutional development.
  - Microfinance Development and Equity Fund (MFDEF).
- Supervisory functions: NABARD shares with RBI certain regulatory and supervisory functions in respect to Co-operative Banks and RRBs.
- NABARD also provides comprehensive consultancy services relating to Agriculture & Rural Development through NABCONS.

**For Further details contact NABARD,** 1-1-61, RTC 'X' Road, Musheerabad, PB No. 1963, Hyderabad – 500 020.Ph: 040-27685502/9866012835; Email : hyderabad@nabard.org; Website: www.nabard.org

~~~~~~~~~~~~ **COMMITTED SERVICE TO RURAL PROSPERITY** ~~~~~~~~~~~~

Nabcons

**Nabard Consultancy Services (Pvt) Ltd.,**
**(Nabcons)**
**(Wholly -Owned Subsidiary of NABARD)**
ISO 9001:2008 Company
**www.nabcons.com**

**We provides consultancy on project design, appraisal and evaluation in agriculture, agro-processing, micro finance and rural developement**
~~~~~~~~~~~~

సిహెచ్. రవీందర్ రెడ్డి, పి. పార్ధసారథి రావ్, అశోక్ ఎస్. ఆలుర్, ఎ. రాజశేఖర్ రెడ్డి, సంజు బిరాజ్ ధర్, ఎ. అశోక్ కుమార్, బేలం వి.ఎస్. రెడ్డి మరియు సి.ఎల్.ఎల్. గౌడ

# చిన్నకారు రైతులను పరపతి సంస్థలతో అనుసంధానించడం

**రైతుల జీవనాలలో అభివృద్ధి అన్నది వారు ఎంత బాగా సంఘటితమవుతారు అన్నదాని మీద ఆధారపడి ఉంటుంది. వారు ఏ మేరకు సంఘటితమయ్యారు, వారికున్న సంస్థాగత ఏర్పాట్లు ఏమిటి అన్న అంశాలు మరియు వారి సామాజిక, రాజకీయ పరిస్థితులు కూడా వనరుల అందుబాటును ప్రభావితం చేస్తాయి. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో మార్పుతీసుకురావడంలో రైతు సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయి.**

పౌల్ట్రీ రంగం వేగంగా (15 –20 శాతం) అభివృద్ధి చెందుతుండడంతో పౌల్ట్రీ ఫీడ్ కు డిమాండ్ పెరుగుతోంది. కానీ పౌల్ట్రీ ఫీడ్ లో ప్రధానంగా ఉపయోగించే మొక్క జొన్న వృద్ధి రేటు మాత్రం ఏడాదికి 2 – 4 % మాత్రమే. దీనికి కారణం పౌల్ట్రీ ఫీడ్ లో కొంత మేరకు మొక్కజొన్న బదులుగా తయారీదారులు జొన్నను, సజ్జను వినియోగించడమే. ఇలా పౌల్ట్రీ ఫీడ్ లో జొన్న, సజ్జ వినియోగించడం చిన్నకారు రైతులకు లాభాన్ని చేకూరుస్తుంది. అందువల్ల పౌల్ట్రీ దాణా పరిశ్రమలో జొన్న, సజ్జ గింజల వినియోగాన్ని పెంచడం ద్వారా భారతదేశంలో చిన్నకారు జొన్న, సజ్జ రైతుల జీవనాలను మెరుగుపరచడానికి ఇక్రిసాట్ సంస్థ సి.ఎఫ్.సి. (కామన్ ఫండ్ ఫర్ కమోడిటీస్), అంతర్జాతీయ ఆహార సంస్థ (ఎఫ్.ఎ.ఓ.) తో కలిసి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. చిన్నకారు జొన్న, సజ్జ రైతులను కూడగట్టి, వారి పంటల ఉత్పత్తిని, ఆదాయాన్ని పెంచుకోవడానికి అవసరమైన ఉత్పాదకాలు (ఎరువులు, విత్తనాలు, కీటకనాశినులు వంటివి), సమాచార సేవలు, పరపతి సౌకర్యాలు, కోతఅనంతరం చేపట్టవలసిన పనులలో తోడ్పాటు మొదలైనవి అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశ్యం. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వారి సాంకేతిక సామర్ధ్యాల పెంపుకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఉత్పాదకత పెంచడానికి మేలైన పంట యాజమాన్య పద్ధతుల గురించిన సమాచారం అందించబడింది. సరఫరా మరియు మార్కెట్ కు సంబంధించిన సంస్థలతో లంకెలు ఏర్పరచడం ద్వారా రైతుల ఉత్పత్తి ఖర్చు, కోతఅనంతరపు ఖర్చులు తగ్గించడం జరిగింది.

రైతుల ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పుడు వారు సరుకును స్థానిక మార్కెట్లలోనో, మధ్య దళారులకో తెగనమ్ముకుంటారన్నది అందరికీ తెలుసున్న విషయమే. వ్యాపారస్థులు వీరి పరిస్థితిని అలుసుగా తీసుకుని రైతులకు గిట్టుబాటుకానంత తక్కువ ధరలకు వీరి ఉత్పత్తులను కొనడం జరుగుతూ ఉంటుంది. కాబట్టి రైతులకు పంటలు పండించే సమయంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనడానికీ, పంటలు పండాక గిట్టుబాటు ధర వచ్చేవరకూ వారి ఉత్పత్తి నిలువఉంచుకున్న సమయంలో వారి రోజువారీ ఖర్చులకూ అప్పు అవసరమవుతుంది.

ఫోటో: ఐ డి ఎఫ్

బృందసమావేశంలో రైతులు



ఈ కార్యక్రమం అమలు చెయ్యడానికి ముందు జరిపిన ఒక అధ్యయనం (బేస్లైన్ సర్వే) వలన సంస్థాగత రుణాలు అందుకోవడంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అవగాహన ఏర్పడింది. అప్పటికి రైతులకు ప్రధానంగా అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాలు – వడ్డీ వ్యాపారులు, స్థానిక ఇన్పుట్ (ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల వంటి ఉత్పాదకాలు) డీలర్లు, ధాన్యం వ్యాపారులు, ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు, స్థానిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు ప్రభుత్వరంగ బ్యాంకులు.

## ఈ ప్రాజక్టు గురించి

ప్రాజక్టు మొదలయ్యే ముందు జరిపిన ఒక అధ్యయనం (బేస్లైన్ సర్వే)లో వెల్లడైన వివిధ సమస్యలను పరిష్కరించడానికి ప్రాజక్టు పూనుకుంది. రైతులు మెచ్చే మంచి జొన్న, సజ్జ రకాలను ప్రవేశపెట్టడం, దీర్ఘ కాలం ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వంటి ఉత్పాదకాలు సరఫర చేయడానికి అవసరమైన సుస్థిరమైన లంకెలను ఏర్పరచడం. క్లస్టర్ కు ఒకటి చొప్పున 5 రైతు సంఘాలు ఏర్పరచడం, చేపట్టిన పనులు దీర్ఘకాలం కొనసాగేటట్లు చేయగలిగే విధంగా వారి సామర్ధ్యాలను పెంచడం ప్రాజక్టు జోక్యాలలో ప్రధానమైనవి.

రైతుల పొలాల్లో నూతన పంట రకాలు, మేలైన ఆచరణ పద్ధతుల ప్రదర్శనలు జరుపబడ్డాయి. సమగ్ర పోషకాల, పంట నిర్వహణా పద్ధతులు జొన్నలో ధాన్యపు దిగుబడిని 19 నుండి 111 శాతానికి పెంచాయి. సజ్జ పంటలో 36 నుండి 120 కి పెరిగాయి. చొప్ప దిగుబడి దాదాపు 25 శాతం వరకూ పెరిగింది.

రైతు క్షేత్ర దినోత్సవాలు, నిపుణులు వచ్చి చూడడం, క్షేత్ర సందర్శన, శిక్షణా కార్యక్రమాలు మొదలైన వాటి ద్వారా శాస్త్రజ్ఞులు, రైతులు వారికి తెలిసిన విషయాలను, అనుభవాన్ని ఒకరితో మరొకరు పంచుకోగలిగారు. ప్రాజక్టు లో భాగంగా గ్రామాలలో నిర్మించిన గోదాముల వంటి నిర్మాణాలలో సరుకును సురక్షితమైన, శాస్త్రీయమైన పద్ధతిలో నిలువచేసుకోవడం వలన, హడావుడిగా కాకుండా సరుకును కూడగట్టి అమ్మడం కుదిరింది.

రైతులను ఇతర వినియోగదారులతో (ఆహారం, పౌల్ట్రీ దాణా, మద్యం పరిశ్రమ) అనుసంధానం చేయడానికి అనేక రైతుల–కొనుగోలుదారుల చర్చలు జరిపించడం జరిగింది. గ్రామాలలో పేదరిక నిర్మూలనకు ఈ విధంగా అనేకమందితో పరిచయాలు ఏర్పడి, వ్యాపార సంబంధాలు నెలకొని కొనసాగడం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ విషయం అన్ని క్లస్టర్లలోను రుజువైంది. ఇంకా ఈ ప్రాజక్టు నేర్పిన పాఠాలు – ప్రాజక్టు మొదలుపెట్టడానికి ప్రణాళికారచనకై తగినంత సమయాన్ని ఇవ్వడం; భాగస్వాముల మధ్య పటిష్టమైన సంబంధాలు, నమ్మకం ఏర్పడేలా చూడడం; వారి వారి పాత్రల గురించిన స్పష్టత; సామర్ధ్యాల పెంపు మరియు ప్రాసెస్ ఓరియంటెడ్ (ఒక పని సక్రమంగా జరిగేలా చూడడం) విధానాలను అవలంభించడం.

చిన్నకారు రైతుల ఆదాయాలు మెరుగుపరచాలంటే ఉత్పత్తి వనరులు, మార్కెట్లు అందరికీ, అన్నివేళలా అందుబాటులో ఉండడం ముఖ్యమని ఈ అధ్యయనం తెలిపింది. కాబట్టి రైతు కుటుంబాల శ్రేయస్సుకు అన్నింటికన్నా ముందు చేపట్టవలసినది ఈ అంశమే.

### రైతులను కూడగట్టడం

రైతులతో చర్చలు జరిపిన మీదట, మరియు వారి గత అనుభవాన్ని బట్టి, రైతులను కూడగట్టి, వనరులను, పరపతిని, ఉత్పాదకాలు, మార్కెట్ల వంటివాటిని అందుకోవడంలో రైతుల సామర్ధ్యాలు పెంచాలంటే రైతులు సంఘాలుగా ఏర్పడడమే మంచిదని ప్రాజక్టు సభ్యులు భావించారు. దీనివలన అనిశ్చితత్వం, లావాదేవీల వ్యయం తగ్గుతాయి. వారు వ్యవసాయంలో అధిక దిగుబడులు, లాభాలు పొందడానికి అవసరమైన నిర్ణయాలను తీసుకునే సాధికారత పొందగలుగుతారు. అంతేకాక వనరులు/ సేవలు వంటివాటి అందుబాటుకి సంబంధించిన నియమాల విషయంలో అసమానతలు ఉంటే వాటి గురించి నిలదీసి అడిగే వీలుంటుంది.

ఈ ప్రాజెక్టు కల్పించుకున్న అంశాలలో ముఖ్యమైనది పంటల యొక్క ఉత్పాదకత పెంచడం. రైతు సంఘాలను సంస్థలతో అనుసంధానం చేయడం మరో ముఖ్యమైన జోక్యం. నిరుపేద రైతులకు అవసరమైన సాంకేతిక అభివృద్ధి గురించి కూడా ఈ ప్రాజెక్టు కొన్ని సహకార కార్యక్రమాలు చేపట్టింది. ఉదాహరణకి, రైతులు, శాస్త్రజ్ఞులు వారి అనుభవాలను పంచుకోవడం, పొలం పనులలో మరింత సమన్వయం సాధించడం, తొలిప్రయత్నంగా చేపట్టే పనులకు తోడ్పాటునివ్వడం, రైతులు వారికి అవసరమైన విషయాలను తెలుసుకోగలిగే సందర్భాలు పెంచడం వంటి వాటి మీద ప్రాజెక్టు దృష్టి పెట్టింది.

### సంస్థాగత పరపతి అందుబాటు

రైతులకు పరపతి పంట ఉత్పత్తి సమయంలోనే కాక పంట అమ్మకం సమయంలో కూడా అవసరమవుతుంది. సంస్థాగతమైన పరపతి అందుబాటు లేని పక్షంలో రైతులకు వారు కష్టపడి పండించిన పంటను తెగనమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఈ ప్రాజెక్టులో పరపతి అవసరాల గురించి వ్యూహరచన చేసే సమయంలో ఉత్పత్తి అనంతరం ఉండే పరపతి అవసరాలను కూడా పరిగణనలోనికి తీసుకోవడం జరిగింది.

ప్రాజెక్టు మొదటి సంవత్సరంలో క్లస్టర్ స్థాయిలో రైతులను, బ్యాంకులతో అనుసంధానం చేసే వివిధ మార్గాలను అన్వేషించడం జరిగింది. క్లస్టర్ గ్రామాలకు చుట్టుపక్కల ఉన్న వివిధ బ్యాంకుల బ్రాంచి మానేజర్లను పిలిచి ఈ ప్రాజెక్టు లక్ష్యాల గురించి చెప్పడం జరిగింది. అప్పు తీసుకునే మొత్తం చాలా తక్కువగా ఉంటుందనీ, ఆ మొత్తానికి రికార్డులు నిర్వహించడం పని ఎక్కువగా ఉంటుందనీ, ఇది వారికి లాభదాయకం కాదనీ ప్రైవేటు బ్యాంకులవారు అన్నారు. అంతేకాక గోదాములకు కొల్లేటరల్ నిర్వహణ ఖర్చులు ఎక్కువగా ఉంటాయని, దీని వలన రైతు మీద పడే భారం అధికంగా ఉంటుందని అన్నారు.

ప్రైవేటు గోదాములకు ఆర్థిక సహాయం అందించడం విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేనందున ప్రాజెక్టు పరిధిలో నిర్మించిన గోదాముల్లో నిలువ ఉంచిన ఉత్పత్తులపై రుణాలు ఇవ్వడానికి క్లస్టర్ స్థాయిలో ఉన్న జాతీయ బ్యాంకుల మానేజర్లు చాలామంది ఇష్టపడలేదు. వారికి ప్రభుత్వ గోదాములైనటువంటి సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సి.డబ్ల్యు.సి.) మరియు స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ (ఎస్.డబ్ల్యు.సి.) వారి గోదాముల్లో నిలువ చేసిన ఉత్పత్తుల మీద రుణాలివ్వడానికి స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. అయితే సి.ఎఫ్.సి. వారి తోడ్పాటుతో నిర్మించిన

## పట్టిక 1. ప్రాజక్టు అంశాలపై రైతుల అభిప్రాయం

| క్లస్టర్ | గ్రామాలలోని ప్రాజక్టు రైతులు పొందిన ప్రయోజనాల శాతం | | | | | |
|---|---|---|---|---|---|---|
| | పంట ఉత్పత్తి | రైతు సంఘాలు | కూడగట్టి నిలువ చేయడం | టోకున అమ్మడం | పరపతి లంకెలు | విశేష విషయం |
| ఆంధ్ర ప్రదేశ్ | | | | | | |
| 1. పలాస్పై | 88 | 75 | 72 | 71 | 72 | ఆంధ్రప్రదేశ్ లోని క్లస్టర్ గ్రామాలలో సగటున 75 % మంది ప్రాజక్టు రైతులు పరపతి లంకెల వలన ప్రయోజనం పొందారు. |
| 2. ఉదిత్యాల్ | 82 | 86 | 78 | 71 | 78 | |
| మహరాష్ట్ర | | | | | | |
| 1. కోయక్ | 70 | 47 | 49 | 42 | 37 | మహారాష్ట్ర లోని క్లస్టర్ గ్రామాలలో సగటున 45 % మంది ప్రాజక్టు రైతులు పరపతి లంకెల వలన ప్రయోజనం పొందారు. |
| 2. అంజన్ పూర్ | 92 | 93 | 61 | 55 | 57 | |
| 3. రోహత్వాడి | 85 | 82 | 47 | 31 | 40 | |
| సగటు | 83.4 | 76.6 | 61.4 | 54 | 56.8 | |

గోదాములలోని సరుకు మీద రుణాలివ్వవచ్చునని వారి ఉన్నత యాజమాన్యం కనుక ఆదేశాలిచ్చిన పక్షంలో రుణాలు ఇవ్వడానికి వారికి ఎటువంటి విధానపరమైన అభ్యంతరాలు ఉండబోవని వారు తెలిపారు.

### పైనుండి – కిందకి

మొదటి సంవత్సరం అనుభవంతో, రెండో సంవత్సరం ప్రాజక్టు వారు పైనుండి – కిందకి అన్న పద్ధతిని అవలంభించారు. కన్సార్షియం (సహాయతా సంఘం) జట్టు సభ్యులు జాతీయ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ (ఎస్.బి.హెచ్.) మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ.) యొక్క ఉన్నత శాఖల అధిపతులను కలిసి మాట్లాడారు. తరువాత వివిధ స్థాయిలలోని శాఖల మానేజర్లతో చర్చలు జరిపి వారికి ప్రాజెక్టు యొక్క లక్ష్యాలను, కార్యక్రమాలను గురించి వివరించారు.

చిన్నకారు రైతులు పండించిన జొన్న, సజ్జ ఉత్పత్తిని కొనడానికి వారు పౌల్ట్రీ ఫీడ్ పరిశ్రమవారితో బై బ్యాక్ ఒప్పందం కుదుర్చుకోవడం అన్న అంశం, బ్యాంకువారికి ఆ రైతులు అప్పు తీర్చగలరు అన్న నమ్మకాన్ని  కలిగించింది. ఆంధ్ర ప్రదేశ్ లోను, మహారాష్ట్ర లోను ఉన్న రైతు సంఘాలకి రుణ సదుపాయాన్ని కలుగచేయడానికి రెండు బ్యాంకులూ ముందుకువచ్చి సంబంధిత క్లస్టరు స్థాయి బ్రాంచి మానేజర్లకు ఉత్తర్వులు అందించాయి.


ఆంధ్ర ప్రదేశ్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు, మహారాష్ట్రలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వారు రైతులకు రుణాలు ఇచ్చేలా ఏర్పాట్లు మొదలయ్యాయి. ఈ రుణాలు అప్పుడు నిలువ చేసుకున్న ఉత్పత్తి మీద, రాబోయే ఖరీఫ్ సీజను (2006) లో పంట ఉత్పత్తి ఖర్చును భరించడానికి, అర్హులైన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ రూపంలో ఇవ్వడానికి నిర్ణయించడం జరిగింది. అటు తరువాత రైతులకు, బ్యాంకర్లకు మధ్యన సుస్థిరమైన లంకెలు ఏర్పరచడానికి, ఈ విధానాన్ని సక్రమంగా, సమర్థవంతంగా అమలు జరిగేలా చూడడానికి ఇక్రిసాట్ లో రెండు సమిష్టి సమావేశాలు జరిగాయి.

### సమిష్టి సమావేశాల ఏర్పాటు

ప్రభుత్వరంగ బ్యాంకులతో పరపతి లంకెలు కలిగి ఉండడం యొక్క ప్రాముఖ్యతను తెలియచెయ్యడానికి గ్రామ స్థాయిలోనూ, క్లస్టర్ స్థాయిలోనూ అనేక సమావేశాలు జరిగాయి. క్షేత్ర స్థాయిలో పనిచేసే వారితో సమాచారాన్ని పంచుకోవడంలో రైతులకు ఉన్న సంశయాలు ఈ సమావేశాలు దూరంచేసాయి. రైతులు పరపతి విషయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పుకోవడానికి ఈ సమావేశాలు వేదికగా మారాయి. రైతులకు మరింత ధైర్యం తెప్పించడానికి, ఈ సమావేశాలకు వచ్చి అప్పు తీసుకునే విధి విధానాలను వివరించవలసిందిగా బ్యాంకు అధికారులను కోరడమైనది. రైతులకొరకు అప్పు తీసుకునే విధివిధానాలు సరళతరం చేయడం, వారి దరఖాస్తు ఫారాలను నింపి ఇవ్వడం కూడా జరిగాయి.

రైతులు బ్యాంకుకు వచ్చి, రుణాల విషయం మాట్లాడడానికి ప్రాజక్టు వారు, బ్యాంకు అధికారులు కొన్ని అనుకూలమైన రోజులను నిర్ణయించారు. దీనివలన రైతుల ధైర్యం పెరిగింది. ఆ రోజులలో బ్యాంకు అధికారులు రైతులకు పూర్తిగా సమయం కేటాయించడం వలన ఈ పద్ధతి రైతుల అభిమానాన్ని చూరగొంది.

## పటం. 1 ప్రాజెక్ట్ లో అభివృద్ధి చేసిన లంకెలు




దిగువ తెలిపిన అంశాలను చర్చించడానికి ఇక్రిసాట్లో ఒక సమిష్టి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ భాగస్వాములు, ఇక్రిసాట్ ప్రతినిధులు, క్లస్టర్లలోని రైతులు, రైతు సంఘం కార్యకర్తలు, డివిజన్ మరియు స్థానిక స్థాయి బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

1. ఆంధ్ర ప్రదేశ్ లోని రైతు సంఘాలను (ఉదిత్యాల్, బాలానగర్ మండలం; పలాపై, మల్దకల్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా) వ్యవసాయ పరపతి కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో అనుసంధానించడానికవసరమైన విధివిధానాలను పూర్తిచేయడం. ఇటువంటి సమిష్టి సమావేశాలే మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన అంజనాపూర్ మరియు రోహత్వాడి క్లస్టర్ల లోను, పర్భని జిల్లాలోని కోకీ క్లస్టర్ లోను కూడా జరిగాయి.
2. ప్రాజెక్టు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం.
3. నిలువ చేసుకున్న వ్యవసాయ ఉత్పత్తులపైన (జొన్న, సజ్జ) ప్రాజెక్టు రైతులకు స్వల్పకాలిక రుణాలనిచ్చే విధివిధానాలను పూర్తిచేయడం.

ఈ చర్చలలో అనేక విషయాలు తెర మీదకు వచ్చాయి. అన్నింటికన్నా ముఖ్యమైనది బ్యాంకువారు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం తప్పకుండా ఉండవలసిన అర్హతలు కల ప్రాజెక్టు రైతులకు రుణాలను మంజూరు చెయ్యడానికి వారు దరఖాస్తు చేసుకునే ప్రక్రియను సులభతరం, వేగవంతం చెయ్యడం. సంబంధిత బ్యాంకు అధికారి వారానికో, పక్షానికో గ్రామానికి వచ్చి దరఖాస్తులను పరిశీలిస్తారు. రైతు సంఘం కార్యదర్శి ప్రాజెక్టు రైతుల దరఖాస్తులన్నింటినీ బ్యాంకు అధికారి వచ్చేసరికి తప్పనిసరిగా జతచేయవలసిన పత్రాలు ఉన్నాయో లేదో సరిచూసి, ఒక్కో బృందం నుండీ ఇరవయ్యేసి దరఖాస్తులను ఒకసారి బ్యాంకుకు సమర్పిస్తారు. ఈ ఏర్పాటు వలన రైతులందరూ బ్యాంకుకు వెళ్లి వారి గుర్తింపును నిరూపించుకుని రుణాల మంజూరు కొరకు ప్రయత్నించే పని ఉండదు.

ఈ సమావేశంలో ఇంకా ఎన్నో విషయాలు చర్చకు వచ్చాయి. రానున్న సంవత్సరంలో కిసాన్ క్రెడిట్ కార్డులను, గోదాము రుణాలను కలిపి 'సైక్లిక్ క్రెడిట్' అన్న ఒకే పథకంగా చేస్తే బాగుంటుందని, లావాదేవీల ఖర్చు కలిసొచ్చేలా రైతులను బృందాలుగా ఏర్పరచాలని బ్యాంకు అధికారులు సూచించారు. గోదాము రసీదుల ఆధారంగా స్వల్పకాలిక రుణాల మంజూరుకు ఉండవలసిన కనీసార్హతలు:

- స్టాక్ అక్కౌంట్ రిజిస్టరు మరియు గోదాము దగ్గర అవసరమైన ఇతర పుస్తకాలను నిర్వహించగల నేర్పును రైతు కమిటీలు కలిగి ఉండాలి.
- రైతు సంఘం ద్వారా రైతుల గుర్తింపు – పేరు, చిరునామా, భూమి మరియు ఇతర వివరాలు తెలిపే ఫోటో గుర్తింపు కార్డులను సభ్యులుగా ఉన్న రైతులకు అందచేసే ఏర్పాటును రైతు సంఘాలు చేయాలి.
- గోదాములు నిర్వహించి, మరమ్మత్తులు చేయించే కమిటీ ఉండాలి.
- సరుకును గోదాములో నిలువచేసుకున్న రైతులకు వేర్ హౌస్ రసీదు ఇచ్చే సంతకందారులను ఎంపికచేసే కమిటీ ఉండాలి.
- బ్యాంకు ఋణం తీర్చి, రసీదు వాపసు ఇచ్చేవరకూ సరుకు విడుదల చేయకుండా ఉండేటట్లు బ్యాంకువారితో ఒప్పందం (ఎం.ఓ.యు.) కుదుర్చుకోవాలి.
- ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతులలో సురక్షితంగా నిలువచేసుకోవడానికి సహాయతా సంఘం (కన్సార్షియం) సంస్థల తోడ్పాటు తీసుకోవాలి.
- అవాంఛనీయ పరిస్థితులనుండి రక్షణకు గోదాముల భీమా, మరియు ఉత్పత్తి భీమా తీసుకోవాలి.

## వ్యవసాయ రుణాలతో ఉన్న ఇబ్బందులు

- సమయానికి అప్పు అందకపోవడం
- ప్రవేటు సంస్థల/వ్యక్తుల నుండి రుణాలు తీసుకున్నప్పుడు వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండడం
- బ్యాంకుల నుండి రుణాలు పొందే విధివిధానాలు కష్టతరంగా ఉండడం
- రుణాలు అందించే విధివిధానాలు జటిలంగా ఉండడం
- ఋణం కోసం పెట్టే దరఖాస్తులను పరిశీలించడంలో ఆలస్యం
- మధ్యవర్తులు కమిషనుకు రుణాలను ఇప్పించడం
- రుణ కాలం సాధారణంగా తక్కువగా ఉండడం

ఈ ఇబ్బందులు వీటితో ముడిపడి ఉన్నాయి:

- ప్రభుత్వం యొక్క విధానాలు. వ్యవసాయ రంగానికి కేటాయించే నిధులు వీటిపై ఆధారపడి ఉంటాయి.
- వ్యవసాయ రుణాలు అందించే సంస్థలకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, కట్టుబాట్లు
- రైతులకు రుణాలు ఇచ్చే సంస్థలలో వైవిధ్యం
- రుణాల మంజూరులో ఉండే లాంఛనాలు, తతంగాలు

గ్రామ స్థాయిలో జరిపిన రైతుల–బ్యాంకర్ల సమావేశాలలో బ్యాంకు ఉన్నతాధికారులు వివిధ రకాల, దీర్ఘ, మధ్యకాలిక పరపతి పథకాల గురించి వివరించారు. అప్పు తీసుకోవడానికి అర్హులైన రైతులను గుర్తించడంలో సహాయం చెయ్యమని ప్రాజక్టు భాగస్వాములను కోరడం జరిగింది. అప్పుగా ఇచ్చే మొత్తం సదరు రైతుకు ఉన్న భూమిని బట్టి, అతని పరపతి అవసరాన్ని బట్టి ఉంటుంది. క్రెడిట్ కార్డ్ పొందడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ (సంబంధిత పత్రాలు సమర్పించడం) కూడా సరళతరం చేయబడింది.

### ప్రభావం

ప్రాజక్టు జోక్యం వలన పరపతి లంకెలలో చిన్నకారు రైతుల భాగస్వామ్యం పెరిగింది. వారు ఎక్కువ అప్పు మొత్తాన్ని తక్కువ శ్రమతో, తక్కువ వడ్డీ రేటుకే పొందారు. ప్రాజక్టు లోని వివిధ అంశాల వలన వారికి చేకూరిన ప్రయోజనాలు ఏమిటన్నది ఒక ఇంపాక్ట్ ఎసెస్మెంట్ (ప్రభావాల అంచనా) అధ్యయనంలో రైతులను అడిగి తెలుసుకున్నారు. (పటం. 1)

పంటల ఉత్పత్తి పెంచే అంశం వారికి ఎంతగానో ఉపయోగపడిందని 83 % మంది అన్నారు. తరువాత ఎక్కువమందికి నచ్చిన అంశం రైతు సంఘాల ఏర్పాటు (76 %). 61 శాతం మంది బల్కింగ్ (కూడగట్టడం), 56 శాతం మంది పరపతి లంకెలు, 54 శాతం మంది బల్క్ మార్కెటింగ్ (సరుకును కూడగట్టి అమ్మడం) వలన ప్రయోజనం చేకూరిందని అభిప్రాయపడ్డారు. సగటున ఆంధ్ర ప్రదేశ్లోని క్లస్టర్ గ్రామాల్లో 75 శాతం మంది ప్రాజక్టు రైతులు, మహారాష్ట్ర క్లస్టర్ గ్రామాలలో 45 శాతం మంది రైతులు పరపతి లంకెల వలన ప్రయోజనం పొందారు.

చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకుని ఏర్పరచిన పరపతి లంకెలు ఈ రైతులను అనియత రుణ వ్యవస్థ నుండి తక్కువ వడ్డీ రేటు ఉన్న నియత వ్యవస్థకు మరల్చాయి. వడ్డీ రేట్లు, ప్రాసెస్సింగ్ ఫీజు (అప్పు ఇవ్వడానికి చెల్లించవలసిన రుసుము) తక్కువగా ఉండడం వలన చాలామంది రైతులు సహకార సంఘాలు, వడ్డీ వ్యాపారుల వద్ద కాకుండా బ్యాంకుల నుండి అప్పుతీసుకోవడానికి మొగ్గు చూపారు. కానీ ఒక 10 శాతం మంది మాత్రం అప్పు కొరకు తాము ఇంకా వడ్డీ వ్యాపారుల మీదే ఆధారపడుతున్నామని చెప్పారు.

రైతుల సమస్యలు ఆర్థిక సంస్థలు అర్థంచేసుకునేలా చేయడంలో ప్రాజక్టు చేపట్టిన జోక్యాలు సఫలం అయ్యాయి. రైతులు, ఆర్థిక సంస్థలు కలిసి మాట్లాడుకోవడంతో ఇరుపక్షాల వారి ఆలోచనా విధానంలో ఎంతో మార్పు వచ్చింది. వ్యవసాయ రంగానికి అవసరమైన పరపతి పథకాల రూపకల్పనలో బ్యాంకు అధికారులకు రైతులు అందించిన సమాచారం, సలహాలు ఉపయోగపడ్డాయి. ఇలా ఒకరి ప్రాధాన్యతలు, ఇబ్బందులు మరొకరు అర్థం చేసుకోవడం రుణాలకు సంబంధించిన నిర్ణయాలమీద సానుకూల ప్రభావాన్ని చూపింది. ఉదాహరణకి లోను దరఖాస్తులను పరిశీలించే ప్రక్రియలను చాలావాటిని బ్యాంకువారు సవరించారు. ప్రాజక్టు రైతులకు వారు ప్రాధాన్యత కూడా ఇచ్చారు.

అలా రైతులు సంఘటితమవడం ద్వారా వారి జీవనాలను మెరుగుపరచుకున్నారు. సంఘాలుగా ఏర్పడిన రైతులను వివిధ సంస్థలతో అనుసంధానించడం వలన వారికి వనరుల అందుబాటు పెరిగింది. అనిశ్చితత్వం తొలగి స్థిరమైన పరిస్థితులు సెలకొన్నాయి. కాబట్టి గ్రామీణాభివృద్ధికి రైతు సంఘాలు ఎంతో కీలకం. ఈ దిశలో ఈ ప్రాజెక్ట్ సాధించిన ప్రగతి ఒక మంచి ఉదాహరణ.

**Ch Ravinder Reddy**
Scientist (Technology Exchange)
ICRISAT, Patancheru 502324,
Andhra Pradesh, India
E-mail: c.reddy@cgiar.org

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 2, జూన్ 2010

ఆర్. సి. కోటె మరియు ఎస్. ఎం. వాగ్లె

# చిన్నతరహా సమగ్ర నీటి వనరుల నిర్వహణ

స్థానిక నీటి సమస్యలను పరిష్కరించడానికి స్థానిక ప్రజలు పూనుకుని, స్థానికంగా లభించే పరిష్కారాలని గుర్తించడమే ఉత్తమమైన మార్గం. మిత్ర (ఎం.ఐ.టి.టి.ఆర్.ఎ. ) వారి అనుభవం దీనికొక ఉదాహరణ. వీరి మార్గదర్శకత్వంలో స్థానిక ప్రజలు నీటి వనరులను అభివృద్ధి చేసుకుని, వాటిని బాగా నిర్వహించుకుంటున్నారు.

నాసిక్ జిల్లాలోని దొమ్మఢాక్ గ్రామం కొండలు, గుట్టలతో ఎగుడు, దిగుడుగా ఉంటుంది. ఈ గ్రామంలోని ప్రజలు ఖరీఫ్ సీజన్ లో సాంప్రదాయ పంటలైన వరి, రాగి, పంటలు పండిస్తున్నారు. ఈ ప్రాంతంలో వర్షపాతం 2,500 మి.మీ. ఉన్నప్పటికీ, వర్షాధార సేద్యం వలన పంట దిగుబడి తక్కువగా ఉండడంతో ఆ గ్రామ ప్రజలు ఉపాధికోసం నాసిక్ నగరానికి వలసపోతున్నారు.

మహారాష్ట్రకు చెందిన బెయిఫ్ (బి.ఎ.ఐ.ఎఫ్.) సంస్థ ప్రోత్సహిస్తున్న మిత్ర అనే అభివృద్ధి సంస్థ, స్థానిక ప్రజలకు ఆహార, ఆదాయ భద్రత కల్పించే ఉద్దేశ్యంతో 2001 లో ‘వాడి? అనే వృక్ష ఆధారిత వ్యవసాయ పద్ధతిని మొదలుపెట్టింది. స్థానిక గిరిజన కుటుంబాలు 47 ఎకరాలలో పండ్ల చెట్లను నాటి, చుట్టూ అడవిని పెంచారు. అయితే ఆ భూమి ఎత్తు పల్లాలతోను, ఏటవాలుగాను ఉండడంవలన ఆ మొక్కలు నిలదొక్కుకోవడానికి నీటి అందుబాటు సమస్యగా మారింది.

ఈ సమస్యను పరిష్కరించడానికి మిత్ర సంస్థ పి.ఆర్.ఎ. వంటి ప్రజలు పాల్గొనే ప్రక్రియలను చేపట్టి సమస్య యొక్క తీవ్రత, ఆ సమస్యను పరిష్కరించడానికి అందుబాటులో ఉన్న పరిష్కారాలను ప్రజలు గుర్తించేలా చేసింది. స్థానిక ప్రజలు ఎంతో ఉత్సాహంతో వారికున్న నీటి వనరులు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి, వారి కుటుంబాల యొక్క నీటి అవసరాలను విశ్లేషించారు. మిత్రవారి మార్గదర్శకత్వంలో, స్థానిక ప్రజలు ఆ గ్రామంలో ప్రస్తుతం ఉన్న నీటి వనరులను, మరియు ఇంకా కొత్త నీటి వనరులను అభివృద్ధి చేయడానికి తగ్గ ప్రణాళికను తయారుచేసుకున్నారు.

ప్రాజెక్ట్ తరువాత పనులకు ప్రణాళిక వేసుకోవడానికి, ఆ పనులను సమన్వయ పరచుకుని నిర్వహించడానికి ఏడుగురు సభ్యులున్న ఒక నీటి వినియోగదారుల సంఘం (వాటర్ యూజర్ గ్రూప్) ఏర్పరిచారు. ఈ నీటి వినియోగదారుల సంఘం యొక్క ముఖ్య విధులు: పనులు అమలయ్యే తీరును పర్యవేక్షించడం, అందుకు కావలసిన తోడ్పాటునందించడం; చెక్ డ్యాములు మరియు ఇతర నిర్మాణాల సంరక్షణ మరియు మరమ్మత్తుల నిర్వహణ. వాడి సభ్యులు అన్నింటికన్నా ముందు, నది మీద ఒక శాశ్వతమైన చెక్ డ్యామును కట్టి, రెండు నీటి బుగ్గలను అభివృద్ధి చెయ్యడానికి నిర్ణయించుకున్నారు.

ఈ బృందం సభ్యులు చెక్ డ్యాము నిర్మాణం గురించి గ్రామసభలో ఒక తీర్మానం ఇచ్చారు. మొదట ఒక తాత్కాలిక చెక్ డ్యామును నిర్మించి నీరు సరిగ్గా నిలువ ఉంటోందో లేదో పరీక్ష చెయ్యాలని అనుకున్నారు. ఈ తాత్కాలిక నిర్మాణాన్ని ఇసుక బస్తాలతో ఆ గ్రామస్థులే నిర్మించారు. ఇది మంచి ఫలితాలనివ్వడంతో శాశ్వతమైన చెక్ డ్యామును కట్టడానికి గ్రామస్థులు ముందుకు వెళ్ళారు. కమిటీ సభ్యులు, వాడి రైతులు అందరూ ఈ చెక్ డ్యాము నిర్మాణంలో పాలుపంచుకున్నారు.

నీటి వినియోగదారుల సంఘం నీటి బుగ్గలున్న రెండు ప్రదేశాలను బావుల వంటి నిర్మాణాలుగా మార్చింది. కొండ ప్రాంతాలలో మంచినీటి అవసరాలకి ఈ నీటి బుగ్గలను, వాటి నుండి వెలువడే నీటిని బట్టి 3 మీ. వ్యాసం కల బావులుగా మార్చడం కానీ, లేదా 2,000 నుండి 3,000 లీటర్ల పరిమాణం కల చిన్న చెరువులలాగా చేయడం కానీ జరుగుతుంది. ఒక్కోసారి ఈ నీటి బుగ్గలు ఎత్తులో ఉంటాయి. అటువంటి సందర్భాలలో ఈ నీటి బుగ్గల నుండి నీటిని పైపుల ద్వారా కిందికి దింపి లోతట్టు ప్రాంతంలో త్రాగు నీటికి, సాగునీటికి ఉపయోగిస్తారు.

అలా సంరక్షించిన నీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవాలని నీటి వినియోగదారుల సంఘం తలచింది. నీటి లభ్యతబట్టి ఏ పంటలు పండించాలన్నది వారందరూ కలిసి ఆలోచించుకున్నారు. ఎక్కువ నీటిని వినియోగించుకునే పంటలను వారు పండించవద్దనుకున్నారు. చెరకు వంటి పంటలను నిషేధిద్దామని కూడా వారు నిర్ణయించుకున్నారు. ఫలితంగా ఈనాడు ఆ రైతులు రబీ సీజన్లో గోధుమ, శనగలు, బంగాళాదుంప, వంకాయ, టమోటా లాంటి పంటలను పండించుకోగలుగుతున్నారు.

దాదాపు 14 ఎకరాల భూమి నీటిపారుదల కిందకి వచ్చి 9 మంది వాడి రైతులకు లాభం కలిగిస్తోంది. వరి ఉత్పత్తి పెరిగింది. నీటి అందుబాటు పెరగడంతో ఒక్కో వాడి కుటుంబం, వారి వాడిల ద్వారా మెరుగైన ఆదాయం, రూ. 20,000 /– పొందగా, ఇతర పంటల ద్వారా అదనంగా మరో రూ. 8000 /– పొందారు.

మిత్ర సంస్థ మహారాష్ట్రలో 95,000 కుటుంబాలతో కలిసి పనిచేసి 62,000 ఎకరాల భూమిని సహాయ నీటి పారుదల కిందకు తెచ్చింది. దీనివలన అక్కడి గిరిజన రైతులు వారి సాంప్రదాయ పంటలతోబాటు ఇప్పుడు గోధుమ, శనగ, ఉల్లి మరియు కూరగాయ పంటలు కూడా పండిస్తున్నారు. దీనివలన ఆ కుటుంబాల సాలీన ఆదాయం రూ. 10,000 నుండి రూ. 25,000 కి పెరిగింది.

**R.C.Kote and S.M. Wagle**
BAIF Development Research Foundation, Pune
E-mail: kote009@rediffmail.com; smwagle@rediffmail.com

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 3, సెప్టెంబరు, 2010

▬ ఎస్. రామ లక్ష్మి

# స్వయం సహాయక బృందాలు – స్వయంనియంత్రణ



**ఎస్.హెచ్.జి.లు, ఎస్.హెచ్.జి. సమాఖ్యలు భారతదేశంలో ఉద్యమరూపం దాల్చాయి. ఈ ఉద్యమ ఫలాలు సుస్థిరంగా ఉండాలంటే సభ్యులు అన్ని విషయాలలోనూ స్వతంత్రంగా వ్యవహరించి, వారి వ్యవస్థలకు వారే పూర్తి సొంతదారులు కావడం ఎంతో ముఖ్యం. అంటే వీటిని ప్రోత్సహించే సంస్థలు వాటి పాత్రను తగ్గించి, క్రమంగా వెనక్కు వచ్చెయ్యాలి. ఎస్.హెచ్.జి.లు, ఎస్.హెచ్.జి. సమాఖ్యల స్వయంనియంత్రణ మహిళలే రూపొందించి, అమలుచేసి, నిర్వహిస్తే ఇది సాధ్యపడుతుంది.**

భారతదేశంలో గ్రామీణాభివృద్ధి మందగతిన ఉండడానికి కారణం ఉత్పత్తి కారకాలు, పరపతి అందుబాటులో లేకపోవడం. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం అనేక విధానపరమైన చర్యలు చేపట్టింది. 1969 లో బ్యాంకులను జాతీయం చేసింది. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల బ్రాంచిలను విస్తరించింది. ప్రాధాన్యతా రంగాలలో రుణాల మంజూరును మరియు 1975 లో గ్రామీణ బ్యాంకులను ప్రవేశపెట్టింది. అలాగే దాతలు పెద్దమొత్తంలో ఇచ్చిన నిధులు కూడా రైతులకు ఉపయోగపడ్డాయి. కానీ ఈ సదుపాయాలన్నీ పెద్ద రైతులే ఉపయోగించుకోగలిగారు. ఈ అభివృద్ధి భూమిలేని నిరుపేదలకి, వ్యవసాయ కూలీలకి, చదువులేని మహిళలకి, చిన్నా చితకా వ్యాపారస్థులకు చేరలేకపోయింది.

విధానకర్తలు ఈ విషయాన్ని గుర్తించి, 1980 దశకంలో, స్వయం సహాయక బృందాల (ఎస్.హెచ్.జి.) ఏర్పాటు విషయమై అభివృద్ధి సంస్థలతోనూ, బ్యాంకువారితోను చర్చలు జరిపారు. ప్రాధాన్యతా రంగంలో అనుకున్న మేరకు రుణాలను మంజూరు చేయలేకపోతున్న బ్యాంకులకు ఎస్.హెచ్.జి. ల ద్వారా ఆ విధిని నిర్వర్తించే అవకాశం దొరికింది, అదీ లాభసాటిగా. ఎస్.హెచ్.జి. ల బ్యాంకింగ్ ను ప్రధాన బ్యాంకింగ్ సేవలలో భాగంగా చెయ్యడానికి నబార్డ్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. తొలి ప్రయత్నంగా 1992 లో 255 ఎస్.హెచ్.జి. లను బ్యాంకులతో అనుసంధానించడం జరిగింది. క్రమంగా ఆ సంఖ్య 69 .5 లక్షల పొదుపుకు సంబంధించిన ఎస్.హెచ్.జి.లకు, 48 .5 లక్షల పరపతికి సంబంధించిన ఎస్.హెచ్.జి.లకు చేరుకొని ఈ కార్యక్రమం కింద 9.7 కోట్ల కుటుంబాలకు లబ్ధిని చేకూరుస్తోంది. 1990 దశకం నాటికి రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు ఎస్.హెచ్.జి. లను కేవలం ఆర్థిక మధ్యవర్తిత్వ సంస్థలుగా కాక ఇతర అంశాల మీద కూడా పనిచేసే ఉమ్మడి ఆసక్తి బృందాలుగా గుర్తించాయి. ఎస్.హెచ్.జి. లు సామాజిక, రాజకీయ, జీవనోపాధి అంశాల మీద కూడా పనిచేసేవి.

సూక్ష్మ ఆర్థిక సహాయం అందించే సందర్భంలో జీవనోపాధులకు తోడ్పాటునివ్వడం అన్నది ప్రాధాన్యతను సంతరించుకుంది. నిజానికి లైవ్లీ హుడ్ ఫైనాన్స్ (జీవనోపాధి ఆర్థిక సహాయం) అన్న పదాన్ని ప్రయోగించినదీ, ఉపయోగిస్తున్నదీ పేరుగాంచిన ప్రభుత్వేతర సంస్థలే. ఎస్.హెచ్.జి.లు వాటి సొంత నిధుల నుండి తమ బృందంలోని రైతు సభ్యులకు రుణాలు అందించడం జరిగింది.

కొన్ని ఎస్.హెచ్.జి.లు వాటర్షెడ్ పనులకోసం వాటర్షెడ్ అభివృద్ధి సంస్థలకు మంజూరైన నిధులను సభ్యుల భూములను బాగుచేసుకోవడానికి అందించే రుణాలుగా మార్చుకున్నాయి. బీడు భూములలోని, ఉమ్మడి భూములలోని పశుగ్రాసాన్ని భూమిలేని పేద ప్రజలు కోసుకునే హక్కును పొందేలా వాటర్షెడ్ అభివృద్ధి సంస్థలను ఒప్పించాయి. దీనివలన ఖాళీగా పడి ఉన్న భూములు పునరుద్దరింపబడి, పచ్చదనాన్ని నింపుకుని నేలకోతను అరికట్టడానికి తోడ్పడ్డాయి. భూమిలేని నిరుపేదలు ఆ భూముల నుండి వచ్చిన పశుగ్రాసంతో, ఎస్.హెచ్.జి. లు అందించిన రుణాలతో పశువులను కొనుక్కుని జీవనోపాధిని పొందగలిగారు. ఇటువంటి కార్యక్రమాలవలన భూమి నాణ్యత పెరిగి, వివిధ రకాల పంటలను పండించడానికి తోడ్పడింది.

### ఎస్.హెచ్.జి. సమాఖ్యలు మరియు జీవనోపాధుల పెంపు

వాటి పరిధికి మించిన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎస్.హెచ్.జి. లు సమాఖ్యగా ఏర్పడవలసిన అవసరం వచ్చింది. ఎస్.హెచ్.జి. లలోని సభ్యుల సంఖ్య చిన్నదిగా ఉండడం వలన అవి పెద్దమొత్తంలో నిధులు సమీకరించుకోలేవు. తమ బృందం పొదుపు చేసిన మొత్తం కానీ, బ్యాంకులవద్దనుండి తీసుకునే మొత్తం కానీ, వాటి సభ్యుల ఆర్థిక అవసరాలను తీర్చడానికి సరిపోదు.

ఉన్నత సంస్థలతో చర్చలు జరపగల శక్తి, బేరమాడగల శక్తి తక్కువగా ఉంటాయి. ఈ కారణంగా ఎస్.హెచ్.జి. లు ఒక కూటమిగా ఏర్పడనారంభించాయి. పూర్తిస్థాయిలో కార్యక్రమాలను అమలుచేసేటప్పుడు నాణ్యత లోపించకుండా చూడడానికి, పెంపుదల ఖర్చులు తగ్గించడానికి, సుస్థిరమైన సంస్థలను ఏర్పరచడానికి 1990 దశకం మధ్యనుండి ప్రభుత్వం మరియు ప్రభుత్వేతర సంస్థలు ఎస్.హెచ్.జి. సమాఖ్యలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ సమాఖ్యలు వివిధ రకాల సేవలను, అనగా సామాజిక, ఆర్థిక, జీవనోపాధి సేవలను అందిస్తాయి. చాలా సందర్భాలలో భారతదేశంలోని ఎస్.హెచ్.జి. సమాఖ్యలు బహుళ ప్రయోజనకారి సమాఖ్యలుగా పనిచేస్తాయి.

ఎస్.హెచ్.జి. ల అభివృద్ధికి జీవనోపాధి తోడ్పాటు ఎంతో కీలకం.

ఎందుకంటే ఎస్.హెచ్.జి.లు సభ్యులకు అందించే రుణాలు ఎక్కువగా జీవనోపాధులకు సంబంధించినవే. ఎస్.హెచ్.జి.లను, ఎస్.హెచ్.జి.ల సమాఖ్యలను సుస్థిరంగా ఉంచేందుకు వీటిని ప్రోత్సహించే సంస్థలు వీరి సామర్ధ్యాల పెంపుకి, కార్పస్ నిధులను, బ్యాంకు నిధులను వీరికి అందుబాటులోకి తేవడానికి మరియు వీరి వ్యాపారాన్ని వృద్ధిచెయ్యడానికి ఎంతో పెట్టుబడి పెట్టాయి. అంతేకాక పునరావృత నిధులు కూడా ఈ ఉద్యమానికి అందించడం జరిగింది. పలు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు జీవనోపాధి విషయంలో జోక్యం కల్పించుకుని, దళారులద్వారా కాకుండా ఈ స్వయం సహాయక బృందాలు వారి ఉత్పత్తులను నేరుగా అమ్ముకునే వీలు కల్పించి, ఎస్.హెచ్.జి. సభ్యుల యొక్క రాబడిని పెంచాయి. ఈ స్వయం సహాయక బృందాలు సమాఖ్యలుగా ఏర్పడిఉండకపోయినా, బయటనుండి జోక్యం లేకపోయినా ఈ విధమైన ప్రయోజనాలు చేకూరడం జరగదని అనుభవం మీద తెలిసింది.

## స్వయం సహాయక బృందాలు, వాటి సమాఖ్యలు

స్వయం సహాయక బృందాల మీద, ఎస్.హెచ్.జి.లను బ్యాంకులతో అనుసంధానం చేసే కార్యక్రమాల మీద చేసిన అధ్యయనాలు, స్వయం సహాక బృందాలుగా ఏర్పడ్డాక ఈ బృందాలలోని సభ్యుల అంతస్తులో, అలవాట్లలో చాలా మార్పు వచ్చినట్లు తెలిపాయి. ఈ బృందాల ఏర్పాటు, సభ్యులు పొదుపు అలవాటు మీద, వారి ఆదాయం మరియు పరపతి అందుబాటు మీద ప్రభావం చూపింది. ఈ సభ్యుల కుటుంబాలలో ఆరోగ్యం, ఆహారం, విద్య వంటి అంశాలలో మార్పు వచ్చింది. మైరాడా (ఓజఖీంఆం), ఆప్మాస్ (ంఖఓంగ) వారు ప్రోత్సహించిన ఎస్.హెచ్.జి. లను 2009 లో మూల్యాంకన చేసినప్పుడు తెలిసిన విషయం ఏమిటంటే మొదట్లో ఈ బృందాలలోని సభ్యులు పేదరికంలో ఉండి వారానికి/ నెలకి కొద్ది మాత్రం డబ్బుపొదుపు చేసినా క్రమంగా వారు పెద్ద మొత్తంలో డబ్బును పొదుపు చేయగలిగారు. బృంద సభ్యులు పొదుపు చేసిన డబ్బును ఈ బృందాలు సరైన విధంగా, బృందానికి రాబడి వచ్చేవిధంగా వినియోగించుకుని సభ్యులకు నాణ్యమైన పరపతి సేవలు అందించాయి. వడ్డీవ్యాపారులపైన ఆధారపడవలసిన అవసరం తగ్గింది. దానితో వడ్డీ వ్యాపారుల ధోరణిలో చెప్పుకోదగ్గ మార్పువచ్చింది. తక్కువ వడ్డీకే అప్పు ఇవ్వడం, కొల్లేటరల్ సెక్యూరిటీ (తనఖా) ఉండాలని పట్టుబట్టకపోవడం, డబ్బులు తిరిగి వసూలు చేసినప్పుడు సౌమ్యమైన పద్ధతులను అవలంభించడం వంటి మార్పులు వచ్చాయి. ఇప్పటికీ రైతులు కొంతవరకూ వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడినప్పటికీ ఇదివరకులా నిరవధికంగా రుణగ్రస్తులవ్వడం లేదు.

ఆంధ్ర ప్రదేశ్ లోని స్వయం సహాయక బృందాలను బ్యాంకులతో అనుసంధానించిన కార్యక్రమం గురించి చేసిన అధ్యయనంలో ఎస్.హెచ్.జి. లలో మూడొంతులమంది సభ్యుల ఉద్యోగ అవకాశాలు పెరిగినట్లు వెల్లడైంది. ఆహారం, మెరుగైన విద్య, వైద్యం కొరకు వారు పెట్టే ఖర్చు పెరిగింది. ఇది వారి ఆదాయం పెరగడాన్ని సూచిస్తుంది. సభ్యులలో చాలామంది అప్పు నుండి విముక్తులయ్యారు.

## స్వయంనియంత్రణ యొక్క ఆవశ్యకత

సమాఖ్యల వలన ఈ ప్రయోజనాలుంటాయని సమాఖ్యల మీద జరిపిన కొన్ని అధ్యయనాలు తెలిపాయి – ఎకానమీస్ ఆఫ్ స్కేల్ (భారీ ఎత్తున పనులు చేపట్టినప్పుడు ఒక్కొక్కరి మీద పడే భారం తగ్గడం), అభివృద్ధికి అయ్యే ఖర్చులు, లావాదేవీలు జరిపే ఖర్చులు కలిసిరావడం, విలువవృద్ధి సేవలు అందించగల వెసులుబాటు, పేదల సాధికారత పెరగడం. అయితే జీవనోపాధుల ఉన్నతికి దీర్ఘకాలికంగా ఆలోచించడం, నిరంతరంగా సామర్ధ్యాల పెంపుకు, నైపుణ్యాల పెంపుకు కృషిచేయడం అవసరం. ఈ నేపధ్యంలో దాతలు మరియు నియత ఆర్ధిక సంస్థల తోడ్పాటుతోను మరియు సొంత నిధులతోను ఎస్.హెచ్.జి. సమాఖ్యలు సుస్థిర జీవనోపాధుల పెంపుకై రుణ సహాయం అందించే స్థాయి వరకూ ఎదగగలవని ఆప్మాస్ వారి అధ్యయనం తెలిపింది. దీనికవసరమైన యాజమాన్య నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమాఖ్యలు జీవనోపాదులకై పనిచేసే సంస్థలతో లంకెలు ఏర్పరచుకోవడం కానీ, కొత్త సహాయ సంస్థలు ఏర్పరచుకోవడం కానీ చెయ్యాలి.

జీవనోపాధుల పెంపు అన్నది సముచితమైన అంతర్గత వ్యవస్థలు, ప్రామాణికాలు, నియంత్రణా యంత్రాంగాలు, వ్యాపార కార్యకలాపాలు చేయడానికవసరమైన చట్టబద్ధమైన అస్తిత్వం, అంతర్గత పాలన, పారదర్శకత మొదలైన అంశాలతో కూడిన సంస్థాగత ప్రక్రియల మీద ఆధారపడి ఉంటుంది. ఈ అంశాలను పెంపొందించాలంటే ఈ సమాఖ్యలకు పటిష్టమైన స్వయంనియంత్రణ మరియు పర్యవేక్షణ వ్యవస్థ అవసరం.

ఎస్.హెచ్.జి.లు, ఎస్.హెచ్.జి. సమాఖ్యల పనితీరుపై విశ్వసనీయమైన సమాచారాన్ని అందించడం, వాటి నిర్వహణ సరిగా ఉండేటట్లు, నష్టం వాటిల్లే ఆస్కారాన్ని తగ్గించడం అన్న అంశాలు స్వయంనియంత్రణకు మూల స్తంభాల వంటివి. అంతేకాక దీనివలన బ్యాంకులు ఇతర ఆర్ధిక సంస్థలకు వీరిపై విశ్వాసం పెరిగి నిధుల అందుబాటు మరింత పెరిగే అవకాశం ఉంది.

2007 లో ఆప్మాస్, సెర్ప్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ, డి.జి.ఆర్.వి. (జర్మనీ) సంస్థలతో కలిసి కామారెడ్డి ప్రాంతంలో ఎస్.హెచ్.జి.లు, ఎస్.హెచ్.జి. సమాఖ్యల కొరకు ప్రయోగాత్మకంగా ఒక ప్రాజక్టు మొదలుపెట్టింది. ఈ ప్రాజక్టు నిజామాబాద్ జిల్లాలోని ఆరు మండలాలలో సెక్టార్ ఓన్ కంట్రోల్ (ఎస్.ఓ.సి.) లేదా స్వయంనియంత్రణ ఉద్యమం (ఎస్.ఎం.యు.) అన్న కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఆప్మాస్ వారి ఈ స్వయంనియంత్రణ జోక్యం ఇంకా ప్రారంభదశలోనే ఉన్నప్పటికీ ఇది ఫెసిలిటేటర్లకూ, స్త్రీలకు ఎన్నో పాఠాలు నేర్పింది.

## స్వయంనియంత్రణ లోని అంశాలు

బృందంలోని సభ్యులకు ప్రయోజనం చేకూరేలా ఎస్.హెచ్.జి. వ్యవస్థను సమర్ధవంతంగా, సుస్థిరంగా పనిచేసే విధంగా, స్వయంసహాయక బృంద సభ్యులు వారి లక్ష్యాలను వారే నిర్దేశించుకుని, అవి సాధించడానికి అవసరమైన కార్యక్రమాలను వారే నిర్వహించి, నియంత్రించుకునేలా చేయడమే ఎస్.హెచ్.జి.లు, ఎస్.హెచ్.జి. సమాఖ్యల స్వయంనియంత్రణ యొక్క ఉద్దేశ్యం. స్వయంనియంత్రణలోని నిర్దిష్టమైన అంశాలు – సభ్యుల ఆర్ధిక, సామాజిక ప్రగతి మరియు సుస్థిరమైన, ప్రజాస్వామ్య, చట్టబద్ధ సంస్థలు. ఎస్.హెచ్.జి. సభ్యుల మరియు వివిధ స్థాయిలలోని వారి ప్రతినిధుల యొక్క సామర్ధ్యాల పెంపుపై స్వయంనియంత్రణ దృష్టి పెడుతుంది. ఈ దిగువ పేర్కొన్న అంశాలలో సభ్యుల/వారి ప్రతినిధుల సామర్ధ్యాలను పెంచడం జరిగింది:

- తగిన నియమాలు, ప్రామాణికాలు (అంతర్గత & బాహ్య)
- ఏకరేకమైన అంగీకరించబడ్డ అక్కౌంటింగ్ మరియు లెక్కలు వ్రాయు పద్ధతి

- నిర్వహణ మరియు రిస్కుల (నష్టం ఏర్పడే అవకాశాలు) ను అంతర్గతంగా, సమర్థవంతంగా నియంత్రించడం
- నిర్బంధ సహకార లెక్కల తనిఖీ
- సంస్థాగత రక్షణ, డిపాజిట్టు భీమా
- క్రమబద్ధీకరణ, పర్యవేక్షణ విధుల నిర్వర్తనకు ఒక ఆర్థిక నియంత్రక సంస్థతో అనుసంధానం

## వ్యవస్థీకరణ, నిర్వహణ

స్వయం సహాయక బృంద సభ్యులు, సమాఖ్యలు స్వయంనియంత్రణ యొక్క అవసరాన్ని గుర్తించి ఆమోదించాలి. బృందం హక్కుదారులుగా ఉండడానికి ఒప్పుకోవాలి. స్వయంనియంత్రణను సమర్థవంతంగా అమలుచేయడానికి సిద్ధంగా ఉండాలి. అందువలన స్వయంనియంత్రణ ప్రక్రియను మొదలుపెట్టడానికి సమాఖ్యల కార్యకర్తలతో కూడిన ఒక సమన్వయ కమిటీని ఏర్పాటుచేయాలి. స్వయంనియంత్రణ ప్రక్రియకు అవసరమైన వ్యూహాలను రచించడం, వ్యాపింపచేయడంపై ఈ కమిటీ దృష్టిపెడుతుంది. అంతర్గత నియంత్రణా వ్యవస్థలను రూపొందించి, నెలకొల్పడంలో, ముఖ్యమైన నిర్వర్తనా ప్రమాణాలను నిర్ణయించడంలో, వివిధ కార్యక్రమాలను యోచించడంలో ఈ సమన్వయ కమిటీ ఎగ్జిక్యూటివ్ (నిర్వహణా) కమిటీకి దిశా నిర్దేశం చేస్తుంది. సమన్వయ కమిటీకి సహాయపడడానికి ప్రోత్సాహక, సాంకేతిక సంస్థల ప్రతినిధులతో ఒక ఎడ్వైజరీ గ్రూప్ (సలహా మండలి) ఏర్పాటు చేయవచ్చు.

అవసరాన్ని బట్టి ఈ ఎడ్వైజరీ గ్రూప్ సమన్వయ కమిటీకి మెటీరియల్/మాడ్యూళ్లను రూపొందించడంలో, సామర్థ్యాలని, పరిజ్ఞానాన్ని పెంచే శిక్షణా కార్యక్రమాలను, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడంలోను, సెల్ఫ్-ఆడిట్ (స్వయంగా లెక్కలను తనిఖీ చెసుకోవడం) మరియు ఎసెస్మెంట్ పద్ధతులను వ్యాప్తి చేయడంలో, వనరులను కూడగట్టడం మరియు చట్టసంబంధమైన విషయాలలో సలహాలనివ్వడంలో తోడ్పడుతుంది. స్వయంనియంత్రణకు సంబంధించిన వివిధ అంశాల మీద ఎడ్వైజరీ గ్రూప్ వర్కింగ్ పేపర్స్ (విషయాలను తెలియచేసే పత్రాలు) తయారుచేసి చర్చలకు, వాదనలకు, నిర్ణయాలు తీసుకోవడానికి సమన్వయ కమిటీ ముందు ఉంచుతుంది.

## సామర్థ్యాలను పెంచడం

ఒక్కో సమాఖ్యలో, ఎగ్జిక్యూటివ్ కమిటీ కొంతమంది ఎస్.హెచ్.జి. సభ్యులను గుర్తించి, అవసరాన్ని బట్టి ప్రాథమిక శిక్షణా కార్యక్రమాలకు వారిని ఫెసిలిటేటర్లుగా నియమిస్తుంది. ఈ ఫెసిలిటేటర్లు బుక్ కీపర్లకు, ఎస్.హెచ్.జి. ప్రతినిధులకు, ఎస్.హెచ్.జి. సమాఖ్యల ప్రతినిధులకు, వార్షిక ప్రణాళిక, బుక్ కీపింగ్, ఎన్నికల విధానం వంటి వివిధ అంశాలమీద శిక్షణను ఇస్తారు. ఫెసిలిటేటర్లు క్షేత్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను జరుపుతున్నప్పుడు ఎడ్వైజరీ గ్రూపు, సమాఖ్య ప్రతినిధులు కొన్నిసార్లు విచ్చేసి అక్కడ అవసరమైన తోడ్పాటు అందిస్తారు.

సబ్-జిల్లా స్థాయిలోని ఎగ్జిక్యూటివ్ కమిటీలకు, అన్ని స్థాయిలలోని సమాఖ్యలకు కూడా ఆర్థిక పత్రాలను (ఫైనాన్షియల్ స్టేట్మెంట్స్), మానిటరింగ్ (పర్యవేక్షణ) రిపోర్టులను అర్థంచేసుకోవడంలో మరియు అంతర్గత, బాహ్య ఆడిట్, ఎన్నికల తంతు వంటి వివిధ అంశాల మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. బుక్ కీపింగ్, వడ్డీలు లెక్క కట్టడం, నివేదికలను సమర్పించడం వంటి నిర్దుష్టమైన అంశాలు కూడా సమాఖ్యలలోని సిబ్బందికి నేర్పించడం జరిగింది.

ఒక్కో సమాఖ్యలో, కొంతమంది సభ్యులను ఫెసిలిటేటర్లుగా గుర్తించి, వారిచే ఎస్.హెచ్.జి. సభ్యుల కొరకు గ్రామ స్థాయిలో ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్స్ (ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలు) నడిపిస్తారు. ఈ ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్స్ నడిపించడానికవసరమైన వివిధ అంశాలలో ఈ ఫెసిలిటేటర్లకు శిక్షణ ఇస్తారు. వీరు తిరిగి ఒక్కో ఎస్.హెచ్.జి.లో 2 –3 రోజులు ఆర్థిక అక్షరాస్యతపై సభ్యులకు అవగాహన కల్పిస్తారు. కుటుంబస్థాయిలో జీవనోపాధి ప్రణాళికలను తయారుచేయిస్తారు, ఎన్నికల ప్రక్రియకి, ఎస్.హెచ్.జి. స్థాయి ప్రణాళికా రచనకి తోడ్పడతారు.

## నిధులను కూడగట్టడం

సాధారణంగా, ఎస్.హెచ్.జి. లు, వాటి సమాఖ్యలు వారి స్వయంనియంత్రణకు వారే వార్షిక చందాలద్వారా, సర్వీసు చార్జీల రూపంలో నిధులను సమకూర్చుకోవాలి. పరాధీనత లేకుండా, బయటివారి జోక్యం లేకుండా ఉండాలంటే స్వయంనియంత్రణ యొక్క అంతిమ లక్ష్యం ఇదే కావాలి. అయితే తొలి దశలలో బయటి నుండి కొంత మేరకు ఆర్థిక సహాయం అవసరమవుతుంది. సామర్థ్యాల పెంపుకు, సరైన వ్యవస్థలు నెలకొల్పడానికి ప్రోత్సాహక సంస్థలు ఆర్థిక తోడ్పాటునిస్తాయి.

## ముగింపు

అప్మాస్ వారి స్వయంనియంత్రణ జోక్యం ఇంకా తొలి దశలలోనే ఉన్నప్పటికీ, ఆ ప్రయత్నం ఫెసిలిటేటర్లకు, స్త్రీలకూ కూడా చాలా పాఠాలు నేర్పించింది. ఎస్.హెచ్.జి.ల, ఎస్.హెచ్.జి. సమాఖ్యల భవిష్యత్తు, వాటి సభ్యులు ఈ మొత్తం వ్యవస్థ – ఎస్.హెచ్.జి.లు మరియు వాటి సమాఖ్యల యొక్క పూర్తి బాధ్యత స్వీకరించడంపై ఆధారపడిఉంటుందన్న సంగతి తేటతెల్లమవుతోంది. మహిళలు ఈ పూర్తి బాధ్యత తీసుకోవడానికి సుముఖంగా ఉండడమే కాక ఆ పని సమర్థవంతంగా కూడా చేయగలుగుతున్నారన్న విషయం కూడా తెలియవచ్చింది. ఇది త్వరగా సాకారమవ్వాలంటే, ప్రోత్సాహక సంస్థలు నేరుగా కల్పించుకోవడం అన్నది మరింతగా తగ్గించుకోవలసిన అవసరం ఉంది. అప్పుడు ఈ ఉద్యమం యొక్క ప్రతినిధులు వారి వ్యవస్థలకు వారు పూర్తిగా సొంతదారులుగా వ్యవహరిస్తారు. సభ్యుల నిర్వహణ, స్వామిత్వం పెరుగుతాయి. కాబట్టి ప్రోత్సాహక సంస్థలు కిందనుండి-పైకి అన్న పద్ధతిని అవలంభించి, ఎస్.హెచ్.జి. ల., ఎస్.హెచ్.జి. సమాఖ్యల స్వయంనియంత్రణ రూపకల్పన, అమలు, నిర్వహణ అన్నీమహిళలే చేసేలా జాగ్రత్త తీసుకోవాలి.

**S. Rama Lakshmi**
Associate Vice President (QA), APMAS
Plot No.2p, Road No.2, Banjara Hills,
Hyderabad 500004

Email: shggateway.in; srama@apmas.org

Website: www.apmas.org

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 2, జూన్, 2010

▬ నారాయణ్ జి. హెగ్డే

# సుస్థిర జీవనోపాధి కల్పనతో బాటు భూతాపాన్ని తగ్గించడం

**వ్యవసాయంలో పశుపోషణ ఒక ముఖ్యమైన అంశం. కానీ ఇటీవల పశుపోషణ వ్యవసాయంతో సంబంధం లేకుండా ఎంతో నిర్లక్ష్యం చేయబడుతోంది. పశుపోషణలో ఉత్పాదకత చాలా తక్కువగా ఉండడంతో గ్రామీణ ఆర్థిక వృద్ధికి, చిన్నకారు రైతుల జీవనోపాధికి పశుపోషణ అంతగా తోడ్పడడంలేదు.**

ప్రపంచంలోని పశుగణంలో 17 శాతం భారత దేశంలో ఉన్నా, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే వీటి ఉత్పత్తి 25 – 30 శాతం మాత్రమే ఉంది. జన్యుపరంగా ఏ విధమైన అభివృద్ధి చేపట్టకుండా, పశుగ్రాస ఉత్పత్తిని పెంచకుండా పశువుల సంఖ్య పెంచుకుంటూ పోవడంవలన పశుగ్రాసానికీ, పశువుల దాణాకీ, తీవ్రమైన కొరత ఏర్పడి పశువుల ఉత్పాదకత మరింతగా దిగజారుతోంది.

అభివృద్ధి చెందిన చాలా దేశాలలో పశుగణాన్ని జీవావరణానికి, పర్యావరణానికి ముప్పుగా భావిస్తారు. ఇటీవల వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు మరిన్ని కొత్త సమస్యలు తెచ్చిపెట్టవచ్చు. ఎక్కువ జనాభా కలిగి ఉండడం వలన, ప్రపంచంలో బొగ్గు పులుసు వాయువు (కార్బన్ డయాక్సైడ్) అత్యధికంగా విడుదల చేసే దేశాలల్లో భారత దేశానిది మూడవ స్థానం.

పశువులు, పేడ వెలువరించే మీథేను వాయువును కూడా భారత దేశం పెద్ద మొత్తంలో విడుదల చేస్తుంది. బొగ్గు పులుసు వాయువు కన్నా 23 రెట్లు వేడిమిని పీల్చుకునే గుణమున్న మీథేను వాయువు బొగ్గు పులుసు వాయువు కన్నా ఎంతో ప్రమాదకరమైనది. కాబట్టి అత్యధిక పశువుల జనాభా కల దేశంగా భారత దేశంలో మీథేను సమస్య తీవ్రమైనదే. కానీ భారతదేశంలోని చిన్నకారు రైతులలో 75 % మందికి పైగా పశుపోషణ ప్రధానమైన జీవనోపాధి. ఈ రైతులకు పశువులు పర్యావరణానికి కలుగచేసే నష్టాలకన్నా, పశుపోషణ వలన వారికి అప్పుడు లభించే ఆహార భద్రత ముఖ్యం.

అనాదిగా పశువులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకి పుష్టికరమైన పాల రూపంలో, పనిచేసే ఎడ్ల రూపంలో, ఎరువు రూపంలో తోడ్పడుతూనే ఉన్నాయి. జన్యుపరమైన అభివృద్ధికి, సకాలంలో వైద్య సంరక్షణ, సమతుల్యమైన మేతను అందించడానికి అవసరమైన సాంకేతిక సేవలు తగినంతగా అందుబాటులో లేనందున క్రమంగా, ఆవుల, గేదెల యొక్క ఉత్పాదకత గణనీయంగా తగ్గిపోయింది. అందువలన అదనపు ఆదాయం కొరకు సన్నకారు రైతులు వారి మందలోని పశువుల సంఖ్యను పెంచే ఆనవాయితీ పెరిగింది. ఈ అదనపు భారం పశుగ్రాసం, దాణా వనరుల సరఫరాపై ఒత్తిడిని పెంచింది.

మహిళలు, భూమిలేని వారు కూడా ఇతర రైతులవద్ద పంట అవశేషాలను, పశుగ్రాసాన్ని కొని పశుపోషణ చేపట్టడం ద్వారా స్వయం ఉపాధి పొందగలరని బెయిఫ్ సంస్థ యొక్క అనుభవం రుజువుచేసింది. సంకర జాతి ఆవుల ద్వారా మంచి ఆదాయం పొందే వీరు ఇంక రోజుకూలికి పనికెళ్ళడం మానుకున్నారు. ఈ విధంగా ఆవులలో, గేదెలలో జన్యుపరమైన అభివృద్ధి జరగడం వలన చిన్నకారు రైతులు తక్కువ సంఖ్యలోనే పశువుల పెంపకం ద్వారా దారిద్ర్యం నుండి బయటపడ్డారు. అంతేకాక పర్యావరణ పరిరక్షణకు, భూతాపాన్ని తగ్గించడానికి కూడా పరోక్షంగా తోడ్పడ్డారు. ఈ కార్యక్రమం ఇప్పుడు 12 రాష్ట్రాలలోని 55 ,000 గ్రామాలలో విస్తరించి దారిద్ర్యరేఖ దిగువన ఉన్న ముప్పై లక్షల కుటుంబాలకు లబ్ధిని చేకూరుస్తోంది.

స్థానికపశువులను సంకరణ పద్ధతుల ద్వారా అభివృద్ధి పరిచే కార్యక్రమాన్ని ఇప్పుడు చాలా రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టడంతో ప్రపంచంలో పాల ఉత్పత్తిలో భారతదేశం ముందుంది. అలాగే జీవావరణానికి ముప్పుగా పరిగణించే మేకల పెంపకాన్ని కూడా జాగ్రత్తగా చేపడితే చిన్న రైతులకు ఉపాధి కల్పించడం జరుగుతుంది. పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్నకారు రైతులు మేకల పెంపకం చేపట్టడం సాధ్యమేనని రాజస్థాన్, గుజరాత్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో బెయిఫ్ సంస్థ చేపట్టిన కార్యక్రమాలు నిరూపించాయి.

## గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించే అవకాశం

పశుపోషణా రంగంలో ప్రత్యేకమైన కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా పశువులు విడుదల చేసే గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించే దిశలో చర్యలు చేపట్టవచ్చు. వీటిలో కొన్ని: పశువుల సంఖ్యను తగ్గించడం; పశువులు ఉత్పత్తి చేసే మీథేను వాయువును తగ్గించడం మరియు ఉత్పత్తి అయిన మీథేను వాయువును ఇంధన అవసరాలు తీర్చడానికి వినియోగించడం.

ఉత్పత్తికి పనికిరాని పశువుల ఏరివేతను విధిగా చేపట్టాలి. ఎందుకంటే ఈ పశువుల వలన అసలే తక్కువగా ఉన్న విలువైన మేత వనరులపై మరింత భారం పడి, జీవ వైవిధ్యం మీద, పర్యావరణం మీద ప్రతికూల ప్రభావం ఏర్పడే ఆస్కారం ఉంది. తక్కువ ఉత్పత్తినిచ్చే పశువుల పోషణ కొనసాగించడం వలన వారు మంచి పశువులను పోషించే అవకాశాన్ని పోగొట్టుకుంటున్నారన్న విషయాన్ని రైతులకు తెలియచెప్పవలసిన అవసరం ఉంది. ఇది చాలా ముఖ్యమైన సమస్య. రైతులు ఉత్పత్తికి పనికిరాని వారి ఆడ, మగ పశువులను వదిలించుకోలేకపోతున్నారు.

ఆవులను కనీసం సంకరజాతి దూడలను ఉత్పత్తి చెయ్యడానికి వినియోగించినా, ఎడ్లకు బదులుగా ఇప్పుడు వ్యవసాయంలో ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు వాడుతుండడం వలన, ఎడ్లకు పనిలేక, వాటిని పోషించడం చిన్న రైతులకు పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో పశుగణానికి సంబంధించిన విధానాన్ని పునః

పరిశీలించవలసిఉంది. ఎక్కువ సంఖ్యలో దుక్కికి పనికివచ్చే స్థానిక జాతుల పోషణకు అయ్యే వ్యయాన్నీ, వాటివలన రైతులకు చేకూరే ప్రయోజనాన్నీ దృష్టిలో ఉంచుకుని, ఎడ్ల వినియోగం పెరిగేందుకు ట్రాక్టర్లవంటి వాటికి ప్రత్యామ్నాయంగా ఎడ్లతో నడిచే యంత్రాలను, పనిముట్లను రూపొందించి, ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఒంటెద్దుతో నడిచే పరికరాలు, నీటిని తోడే యంత్రాలు, గృహ అవసరాలకు విద్యుత్తును ఉత్పత్తిచేసే సాధనాలను రూపొందించినట్లయితే ఎడ్లను పోషించడం గిట్టుబాటు అవుతుంది.

భూతాపాన్ని తగ్గించడానికి పశు పోషణా రంగంలో చేపట్టే మరొక పద్ధతి, వాతావరణంలోకి విడుదలయ్యే మీథేనును నియంత్రించడం. వివిధ రకాల దాణాలను జీర్ణం చేసుకునే ప్రక్రియలో పశువులు మీథేనును ఉత్పత్తిచేస్తాయి. పీచు పదార్థం ఎక్కువగా ఉన్న కొన్ని రకాల దాణాలు జీర్ణం చేసుకునేటప్పుడు పశువులలో మీథేను విడుదల అధికం అవుతుంది. కాబట్టి మీథేను ఉత్పత్తిని తగ్గించాలంటే పశువులకు ఈ విధమైన పీచు పదార్థాన్ని ఇచ్చేముందు ఆ మేతలోని 'లిగ్నిన్' అన్న పదార్థాన్ని విచ్ఛిన్నం చేసే సాంకేతిక ప్రక్రియలను రూపొందించవలసిఉంది. మేతలోని పీచు పదార్థాన్ని విచ్ఛిన్నం చెయ్యడానికి అనేక భౌతిక, జీవరసాయన, సూక్ష్మ జైవిక ప్రక్రియలు ఉన్నాయి. వీటిని ప్రమాణీకరించి పశుపోషణ చేపట్టే రైతులకు నేర్పించాలి.

పశువుల కొట్టాలను వదిలి వాతావరణంలో కలిసే లోపలే మీథేన్ వాయువును పట్టుకునే ప్రయత్నం కూడా చెయ్యాలి. పశువులు ఉన్న ప్రతి రైతు బయోగ్యాస్ ఉత్పత్తి చేపడితే పేడ నుండి వెలువడే మీథేను వాతావరణాన్ని కలుషితం చెయ్యకుండా అరికట్టవచ్చు.

గ్రామాలలో గృహావసరాలకి (వంటకు, వెలుగుకు) అవసరమైన ఇంధనానికి కొరత ఉన్నప్పటికీ ఈ దిశలో శ్రద్ధ కరువయ్యింది. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండీ ఖాదీ సంస్థ, మరియు వివిధ మంత్రిత్వ శాఖలు ప్రోత్సహిస్తున్నప్పటికీ ఈ బయోగ్యాస్ ప్లాంట్లు ప్రాచుర్యం పొందకపోవడానికి గల కారణాలు: బయోగ్యాస్ ప్లాంట్ల డిజైను సరిగ్గా లేక ఎక్కువ స్థలాన్ని ఆక్రమించడం; ఎక్కువ పెట్టుబడి; నిర్మాణం అనంతరం అవసరమైన సాంకేతిక సేవలు అందుబాటులో లేకపోవడం; మరియు కిరోసిన్, విద్యుత్, బయోమాస్ వంటి ఇతర ఇంధన వనరులపై ఆకర్షణీయమైన సబ్సిడీలను అందించడం. ఇళ్ళ పైకప్పుల మీద కూడా అమర్చడానికి వీలుగా ఉండే విధంగా కుదుమట్టంగా ఉండి, వంటింటి వ్యర్థాలూ, పేడ, రెండింటితోనూ పనిచేసే విధంగా బయోగ్యాస్ ప్లాంట్లను రూపొందించే ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**Narayan G Hegde**
Trustee & Principal Adviser,
BAIF Development Research Foundation,
NH No 4, Warje, Pune 411 058

E-mail: nghegde@baif.org.in

ఆంగ్ల మూలం: లీసా ఇండియా సంపుటి 12, సంచిక 1 , మార్చి, 2010



లక్షలాదిమంది చిన్నతరహా రైతులకు మేకలు జీవనోపాధి కల్పిస్తాయి

లీసా ఇండియా
LEISA INDIA

తెలుగులో ఈ సంచికను ఇండియా డెవలప్‌మెంట్ గేట్‌వే ఇనిషియేటివ్ వారి భాగస్వామ్యంతో లీసా ఇండియా టీమ్ వారు ప్రచురించారు. ఎయమ్ఇ సంస్థ చిరునామా : ఎయమ్ఇ సంస్థ, నం. 204, 100 ఫీట్ రింగ్ రోడ్, మూడవ స్టేజ్, బనశంకరి, బెంగళూరు – 560 085